జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 256 | హైదరాబాద్, జులై 06 మంగళవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## నీళ్లు... నియామకాలే..

# రేవంత్ అస్త్రాలు



హైదరాబాద్, జూలై 5, :దేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడిగా నియమితుడైన రేవంత్ రెడ్డి వేగంగా పావులు కదుపుతున్నారు. ఎందరో సీనియర్లను కాదని తనకు పగ్గాలు ఇచ్చిన కాంగ్రెసుకు బలం చేకూర్చాల్సిన బాధ్యత అతనిపై ఉంది. రాష్ట్రం ఇచ్చి కూడా నష్టపోయిన తెలంగాణలో హస్తానికి ఆధిక్యం సమకూర్చే వ్యూహ రచన చేస్తున్నారు. లీడర్ గా తన ఇమేజ్ పెంచుకోవడంతోపాటు ప్రజల్లో కాంగ్రెసు పట్ల క్రేజ్ పెంచాలనేది ఆలోచన. తాజాగా టీఆర్ఎస్ మరోమారు నీళ్ల తగాదాతో సెంటిమెంటు సెగ పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది. దానినే అస్త్రంగా మలచుకుంటూ కేసీఆర్ ను టార్గెట్ చేయాలని, టీఆర్ఎస్ ను బద్నాం చేయాలని పీసీసీ నేత కాంగ్రెసు అధిష్టానానికి నివేదిక పంపినట్లు తెలిసింది. ఏపీ, తెలంగాణ జల వనరుల వివాదం తో హుజూరాబాద్ లో టీఆర్ఎస్ ను గట్టెక్కించాలనేది కేసీఆర్ ఎత్తుగడ. ఈ అంశాన్ని కేవలం ఉప ఎన్నికతోనే ముడి పెట్టకుండా రాష్ట్రం మొత్తం కాంగ్రెసు హవా పెంచడానికి వాడుకోవాలనేది రేవంత్ రెడ్డి దూరాలోచన. ఆ దిశలో ఇప్పటికే యాక్షన్ ప్లాన్ రెడీ చేసినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.రేవంత్ రెడ్డి కి ఇప్పటికే తెలంగాణ మీడియా పెద్ద పీట వేయడం ప్రారంభించింది. ప్రజల్లోకి వెళ్లేందుకు మార్గం **(మిగతా 2లో..)**

# గులాబీ శిబిరంలో కలవరం



హైదరాబాద్, జూలై 5, :కేసీఆర్ కు కుడిభుజంగా ఉన్న ఈటెల రాజేందర్ ను వ్యూహాత్మకంగా బయటకు పంపించారు గులాబీ బాస్. అప్పటినుంచి గతంలో ఎన్నడు లేనివిధంగా గులాబీ శిబిరంలో కలవరం మొదలైందనే చెప్పాలి. కరోనా సెకండ్ వేవ్ ను సైతం పక్కన పెట్టి కారు పార్టీ లోని అధినేత నుంచి కింది స్థాయి నేతవరకు క్షేత్ర స్థాయిలోకి దిగిపోయారు. ఒక్కసారిగా రాజకీయాలు హీటెక్కిపోయాయి తెలంగాణ గడ్డపై. ఒక పక్క ఈటెల ప్రభావంతో అసంతృప్తులు పార్టీ నుంచి జారిపోకుండా కట్టడికి పటిష్ట వ్యూహం. మరోపక్క హుజురాబాద్ లో ఉప ఎన్నిక గెలిచేందుకు వెనుక ముందు కార్యాచరణ పెద్దఎత్తునే మొదలైపోయింది.మాజీ స్పీకర్ మధుసూధనాచారి, కడియం శ్రీహరి మొదలు హరీష్ రావు వరకు గతంలో ఫైర్ గన్స్ గా ఉద్యమ సమయంలో వెలుగు వెలిగిన గులాబీ దళంలో ఉన్న వారందరిని ఒక్కసారిగా అక్కున చేర్చుకున్నారు కేసీఆర్. వారినే అస్త్రాలుగా మలచి తన ప్రత్యర్థి శిబిరంపై ఎక్కుపెట్టారు. ఫామ్ హౌస్ సిఎం అనే పేరును తుడిచేసుకుంటూ జిల్లా టూర్స్ మొదలు పెట్టేశారు. సర్పంచ్ ల స్థాయి నాయకులతో నేరుగా ఫోన్ లో మాట్లాడటం వీలైతే భోజనాలు కూడా చేయడం వారి ఇంటికి ముఖ్యమంత్రి వెళ్ళి క్యాడర్ కు తానిచ్చే ప్రాధాన్యత ఇది అని చెప్పక చెప్పడం. టోటల్ గా మాస్ క్లాస్ లీడర్ తానే అనే అవతారం దాల్చడం. ఇలా ఒకటేమిటి ఇప్పుడు కేసీఆర్ విశ్వరూపం రోజుకో అవతారం అంతా దర్శించుకుంటున్నారు.ఇక దూకుడు గా ఉండే కేసీఆర్ తనయుడు కెటిఆర్ మరింత స్పీడ్ గా రాజకీయాలు మరోపక్క సాగిస్తూ అభివృద్ధి మంత్రం పఠిస్తూ నడుస్తున్నారు. ఈవిధమైన రాజకీయాలు తెలంగాణ ఉద్యమ సమయంలో తప్ప ఇప్పటివరకు తెలంగాణ లో ఎవరు చూసి ఉండలేదన్నది ప్రస్తుతం టాక్. వీటన్నిటికీ ఒకే ఒక్కడు ఈటెల రాజేందర్ అన్నది సామాన్యుడికి సైతం అర్థం కావడం గమనార్హం.అయితే కేసీఆర్ అండ్ టీం పడుతున్న కష్టం హుజురాబాద్ లో ఈటలను ఓడిస్తేనే ఫలిస్తుంది. మరి గులాబీ దళపతి కోరికను ఎలా అడ్డుకుంటారో ఆయన స్కూల్ నుంచే వచ్చిన ఈటల ఎలా బ్రేక్ చేస్తారన్నది సర్వత్రా ఆసక్తికరం.

# హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో రాంవిలాస్ పాశ్వాన్ జయంతి వేడుకలు

హైదరాబాద్ జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపకుడు రాం విలాస్ పాశ్వాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో దళిత సాధికారత పై నిర్వహించిన సమావేశంలో కేక్ కట్ చేస్తున్న పెండ్యాల నర్సింగరావు, అడ్వొకేట్స్ మిళింద్ గోపి, నాగుల శ్రీనివాస్ యాదవ్, కార్మిక నాయకులు గొల్లపల్లి దయానంద రావు,మమతా రెడ్డి, కొలను పద్మజ, ప్రధాన కార్యదర్శి మేకల విజయ లక్ష్మి, సై%శీ%టిస్ట్ కోడెల శంకరప్ప, రచయిత నేరెళ్ల కోటేశ్వరరావు, కాపునేత శ్రీనివాస్ రావు, సామాజిక వేత్త పి. మృత్యుంజయ, యువ నాయకులు బొట్ల అబ్బయ్య, అనుజ్ కుమార్, సుధాకర్, చింతల సాయిబాబా, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి




పి శంకర్, ఎస్సీ ఎస్టీ మేధావుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు సీ బీ ప్రసాద్, విశ్లేషకులు, అశోక్ రాజు, సీ హెచ్ సునీల్, ప్రఫుల్ రాంరెడ్డి తదితర నాయకులు

## మీ జల జగడం...

# మా పరిధిలో లేదు: హైకోర్టు



హైదరాబాద్: అంతర్రాష్ట్రాల జల వివాదంపై విచారించే అధికారం సుప్రీంకోర్టుకు గానీ, తమ పరిధిలో లేదని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కృష్ణా జలాల వివాదంపై హైకోర్టులో విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రైబ్యునల్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయి కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. సెక్షన్ 11 అంతర్రాష్ట్రాల జల వివాదం ప్రకారం.. ఈ పిటిషన్ అర్హతపై పిటిషనర్‌లను ప్రశ్నించింది. సుప్రీంకోర్టు 2008లో జల వివాదాలపై ఇచ్చిన తీర్పును చదువుకుని మంగళవారం రావాలని వారికి ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

## కృష్ణా నది యాజమాన్య బోర్డుకు...

# ప్రభుత్వం మరో లేఖ



హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాల నేపథ్యంలో కృష్ణా నది యాజమాన్య బోర్డుకు రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ మరో లేఖ రాశారు. ఈ నెల 9న తలపెట్టిన త్రిసభ్య కమిటీ భేటీ వాయిదా వేయాలని బోర్డుకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీ తర్వాత పూర్తి స్థాయి బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జల విద్యుత్ ఉత్పత్తి ఆపాలన్న ఏపీ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు రజత్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ అజెండాను లేఖలో పొందుపరిచారు. తెలంగాణ అంశాలను 20వ తేదీ తర్వాత జరిగే బోర్డు సమావేశం అజెండాలో చేర్చాలని కోరారు.ప్రధానంగా తెలంగాణ, ఏపీ మధ్య నీటి పంపకాలపై పునఃసమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న రాయలసీమ, ఆర్డీఎస్ కుడి కాల్వ పనులు ఆపాలన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి కృష్ణా బేసిన్ వెలుపలకు ఏపీ ప్రభుత్వం ఎక్కువ నీటిని తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు లభించడంతో తెలంగాణకు అదనంగా 45 టీఎంసీలు కేటాయించాలని ప్రతిపాదించారు. తాగునీటి జలాలను 20 శాతంగానే లెక్కించాలని చెప్పారు. తెలంగాణ మిగులు జలాల లెక్కింపు వ్యవస్థ ఏర్పాటు చేయాలని రజత్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

# ఐటీ చట్టంలోని సెక్షన్ 66ఏను ఇంకా వాడుతున్నారా?



న్యూఢిల్లీ: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని 66ఏ సెక్షన్‌ను 2015వ సంవత్సరంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. 2000 సంవత్సరంలో రూపొందించిన ఆ చట్టాన్ని ఇంకా కొన్ని కేసుల్లో నమోదు చేస్తున్నారు. దీనిపై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పీపుల్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్(పీయూసీఎల్) దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఐటీ యాక్ట్‌లోని 66ఏ సెక్షన్‌ను ఎప్పుడో రద్దు చేశారని, మరెందుకు ఆ సెక్షన్ ప్రకారం ఇంకా కేసులు నమోదు చేస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. ఈ పరిణామాలు దారుణంగా ఉన్నాయని సుప్రీం విస్మయాన్ని వ్యక్తం చేసింది. జస్టిస్ రోహింటన్ నారీమన్, కేఎం జోసెఫ్, బీఆర్ గవాయిలతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ చేపడుతూ.. రద్దు అయిన ఆ చట్టం గురించి దేశంలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్లకు తెలియజేయాలని తన తీర్పులో కేంద్రాన్ని ఆదేశించింది. 2015 మార్చి 24వ తేదీన ఓ తీర్పులో ఐటీయాక్ట్‌లోని 66ఏ సెక్షన్‌ను రాజ్యాంగవ్యతిరేకమని కోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే. ఆ చట్టం కింద దేశవ్యాప్తంగా 745 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

# సకాలంలో రుణాలు అందించాలి:హరీష్ రావు



సిద్దిపేట : రైతులకు సకాలంలో రుణాలు అందించాలని, రైతుబంధు, ఫించన్లు, పంట రుణాల్లో కోత విధించొద్దని బ్యాంకర్లకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సూచించారు. సిద్దిపేట జిల్లా ములుగు హార్టికల్చర్ యూనివర్సిటీలో యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌ను మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ కబీర్ భట్టాచార్య, రీజనల్ మేనేజర్ జి శంకర్ లాల్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నీరజతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత 17 నెలలుగా కరోనా విపత్కర పరిస్థితుల్లో దేశ, **(మిగతా 2లో..)**

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# నీళ్లు... నియామకాలే.. రేవంత్ అస్త్రాలు

(మొదటి పేజీ తరువాయి)

సుగమం అయ్యింది. అసమ్మతి కారణంగా మళ్లీ కాంగ్రెసు బజారున పడుతుందని ప్రత్యర్థులు ఆశించారు. రేవంత్ అదృష్టమేమో తెలియదు. అసమ్మతి గప్పున చల్లారిపోయింది. దీంతో తన లక్ష్యం వైపు సింగిల్ పాయింట్ అజెండాతో పని మొదలుపెట్టేందుకు అవకాశం ఏర్పడింది. టీఆర్ఎస్ లేవనెత్తిన జలవివాదాన్ని కాంగ్రెసు అజెండాగా మార్చేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. కేవలం రాష్ట్రంలో కాకుండా పార్లమెంటు వేదికగా దీనిపై రచ్చ చేయాలని నిర్ణయించారు. తాను రాష్ట్రం హక్కుల కోసం టీఆర్ఎస్ కంటే ఎక్కువగా పోరాడతానని నిరూపించుకునేందుకు ఇదో అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నారు. కాంగ్రెసు పార్టీకి రాష్ట్రంలో లీడర్ గానే కాకుండా కేసీఆర్ కు దీటైన నాయకుడిగా కూడా ప్రజల్లో నాటుకుపోవడానికి ఇదే చాన్సుగా రేవంత్ రెడ్డి యోచిస్తున్నారు. ఈనెల 28 న మొదలయ్యే పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర అంశంపై గళమెత్తేందుకు అజెండా రెడీ చేస్తున్నారు. వైసీపీ, టీఆర్ఎస్ రెండు రాష్ట్రాల్లోనూ తమకు రాజకీయ ప్రయోజనం సమకూరే విధంగా తెలివైన రాజకీయం నడుపుతున్నాయి. దీనిని బద్దలు చేయాలంటే రెండు పార్టీలను పార్లమెంటులోనే నిలదీయాలనేది యోచన. పనిలో పనిగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని సైతం బరిలోకి లాగవచ్చు. కాంగ్రెసు పార్టీ తెలంగాణ ప్రయోజనాలు, విభజన చట్టం పేరుతో ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో రేవంత్ రెడ్డి అజెండాకు మద్దతు పలుకుతుంది. ఆ పార్టీకి ఏపీలో ఎలాగూ పొలిటికల్ స్టేక్స్ లేవు. సమీపభవిష్యత్తులో అక్కడ బలపడే అవకాశాలు కూడా లేవు. అందువల్ల తెలంగాణ రాష్ట్రాన్ని ఏకైక ప్రాతిపదిక చేసుకోవడానికి అభ్యంతరాలు లేవు. రెండు రాష్ట్రాల నీటి వివాదంపై లోక్ సభలో నోటీసు ఇచ్చి, చర్చకు పట్టుపడితే అది రేవంత్ రెడ్డి ఘనతే అవుతుంది. అవసరమైతే పోడియంలో గందరగోళం సృష్టించి సస్పెండ్ కావడానికి కూడా సిద్ధమేనని రేవంత్ అనుచరులు పేర్కొంటున్నారు. అదే జరిగితే వైసీపీ, టీఆర్ఎస్ లు సైతం తమ పార్టీల ప్రయోజనాల కోసం లోక్ సభలో రంగంలోకి దిగక తప్పదు. ఈ రచ్చ ఎటు దారి తీస్తుందో తెలియదు. వైసీపీ, టీఆర్ఎస్ లు తప్పించుకోలేవు. పైపెచ్చు కేంద్రం ఇరకాటంలో పడుతుంది. ఆ క్రెడిట్ మాత్రం రేవంత్ ఖాతాలోనే పడుతుంది. కాంగ్రెసు పార్టీకి తెలంగాణలో ఇమేజ్ వస్తుంది. నిధులు, నీళ్లు, నియామకాలు అన్న సెంటిమెంటుతోనే తెలంగాణ ఆవిర్భవించింది. నిధుల సమస్య దానంతటదే సద్దుమణిగిపోయింది. నీళ్లు, నియామకాలు అంశం ఇంకా నలుగుతూనే ఉంది. నిరుద్యోగులు నిరంతరం పెరుగుతూనే ఉంటారు. అందరికీ ఉపాధి చూపించడం ప్రభుత్వం వల్ల కాదు. నీళ్ల అంశమూ తేలేది కాదు. పైపెచ్చు దక్షిణ తెలంగాణకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందనే వాదన ఉంది. కాళేశ్వరం వంటి బారీ ప్రాజెక్టులు ఉత్తర తెలంగాణలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వం, దక్షిణ తెలంగాణలో కాంగ్రెసు హయాం నుంచి నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులనే పూర్తి చేయలేదు. పీసీసీ అధ్యక్షుడిగా నేరుగా ఉత్తర, దక్షిణ తెలంగాణలనే విభజన చేసి మాట్లాడటం రేవంత్ రెడ్డి కి రాజకీయంగా నష్టదాయకం. అందువల్ల జిల్లాల వారీగా అన్యాయం అంటూ ప్రత్యేక అజెండాతో దక్షిణ తెలంగాణకు ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదనే అంశాన్ని హైలైట్ చేయాలని భావిస్తున్నారు. ఏ కత్తితో యుద్ధం చేసేవాడు, ఆ కత్తికే బలవుతాడనే మొరటు సామెత ను రేవంత్ రెడ్డి పదే పదే ప్రస్తావిస్తున్నారు. కేసీఆర్ తరచూ లేవనెత్తే నీళ్ల అంశమే ఆయనను రాజకీయంగా డిఫెన్స్ లో పడేసి టీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందనేది కొత్త పీసీసీ నేత అంచనా.

## సకాలంలో రుణాలు అందించాలి: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రజానీకం కొట్టుమిట్టాడుతున్న దృష్ట్యా పేద మధ్యతరగతి ప్రజలకు రుణాలు అందిస్తూ బ్యాంకులు ఆదుకోవాలని కోరారు. రైతు బంధు, ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. త్వరలో ఫారెస్ట్ కళాశాలను ఫారెస్ట్ యూనివర్సిటీ చేసే యోచనలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని తెలిపారు. ఫారెస్ట్ కళాశాల విద్యార్థుల సౌలభ్యం కోసం ఉపయోగపడేలా బ్యాంకు సేవలు అందించాలన్నారు. యూనివర్సిటీ ఆవరణలో వాహనదారుల కోసం రోడ్డు ప్రక్కన ఏటీఎం ఏర్పాటుకు అధికారులు సహకరించాలన్నారు. కార్పొరేషన్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకులు యూనియన్ బ్యాంకులో విలీనమైన తర్వాత మొదటి బ్రాంచ్‌ను సిద్దిపేట జిల్లా హార్టికల్చర్ యూనివర్సిటీలో ప్రారంభిస్తున్నందుకు బ్యాంకు వర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటి వరకు లక్షా 51 వేల బిజినెస్ చేపట్టినట్లు, దేశంలో 5వ స్థానంలో, తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంతో యూనియన్ బ్యాంకు సేవలు అందిస్తున్నదని మంత్రికి బ్యాంకు అధికారులు వివరించారు. అంతకు ముందు ఉద్యానవన యూనివర్సిటీ ఆవరణలో హరీష్ రావు మొక్కలు నాటారు.

## ఈ నెల 19న స్థాయి సంఘ సమావేశాలు

### జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

మంచిర్యాల, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా కేంద్రంలో ని జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో ఈ నెల 19వ న స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గం?ల నుండి 11 గం?ల వరకు స్థాయి కమిటీ-2 (గ్రామీణాభివృద్ధి), 11 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు స్థాయి కమిటీ-3 (వ్యవసాయం), మధ్యాహ్నం 12 గం?ల నుండి 1 గం?ల వరకు స్థాయి కమిటీ-4 (విద్య, వైద్య సేవలు), మధ్యాహ్నం 1 గం?ల నుండి 2 గం?ల వరకు స్థాయి కమిటీ-5 (మహిళా సంక్షేమము), మధ్యాహ్నం 3 గం.ఎల నుండి సాయంత్రం 4 గం.ఎల వరకు స్థాయి కమిటీ -6 (సాంఘిక సంక్షేమము), సాయంత్రం 4 గం?ల నుండి 5 గం?ల వరకు స్థాయి కమిటీ-7 (నిర్మాణపను పనులు), స్థాయి కమిటీ-1 (ప్రణాళిక, ఆర్థిక) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో నకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి

### 9వ వార్డు కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్



వికారాబాద్ జూలై 05 ప్రజాపాలన బ్యూరో : అభివృద్ధే లక్ష్యంగా పట్టువదలని విక్రమార్కునిలా కృషి చేస్తున్నామని 9వ వార్డు కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యానాయక్ అన్నారు. అపరిష్కృత సమస్యలను గుర్తించి వెంట వెంటనే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా చెంచుపల్లి, అనంతగిరిపల్లి తండా, గిరిగెట్ పల్లిలలో పిచ్చి మొక్కలను తోలగించి శుభ్రం చేయించామని వివరించారు. పారిశుద్ధ్య పనులు, తడి పొడి చెత్త అవగాహన, పరిసరాల శుభ్రత వంటి సమస్యలను పరిష్కరించామని చెప్పారు. వార్డు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో నన్ను ఒక కుటుంబ సభ్యురాలిగా భావించడం సంతోషం వ్యక్తం చేశారు. ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దేందుకు నా వంతు ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి వరం లాంటిది

### డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్



వేడివల్లి, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి) : పేద ప్రజలకు ఆపద సమయంలో సీఎం సహాయ నిధి వరం లాంటిదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్ ఆంజనేయులుకు రూ 27,500 లు మంజూరైన చెక్కులను డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు.

## ప్లాస్టిక్ వల్ల అనర్థాలనిఎకామీ సంస్థ

బాలాపూర్:జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:పతి షాప్ కు వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలిని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కార్యాలయం ముందు ఎకమి 3 ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరుతూ వివిధ షాపుల యజమానులకు ఆదివారం నాడు కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా, ఎకమీ3 సంస్థ వారి తో పాటు కలిసి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ..... ప్లాస్టిక్ వాడకం తగ్గించాలిని (%వఒశీఎఎ%3) ఎకమీ 3 అనే సంస్థ అవగాహనా కార్యక్రమాన్ని ప్రతి షాప్ కి వెళ్లి యజమాన్యంకి (%జూశీశ్రీవ్‌ష్ట్రఱఅ%) పాలిథిన్ వాడకాన్ని తగ్గియ్యాలిని దాని వల్ల జరిగే అనర్థాలను ఎక్కువగా ఉన్నాయని అన్నారు. చెత్త, చెదారం ప్లాస్టిక్ కవర్లలో వేయడం వల్ల మట్టిలో కలిసిపోకుండా కొన్ని సంవత్సరాలు అలాగే ఉంటుందిని, దీనివల్ల చెట్లు సారవంతం తగ్గిపోతుంది అని చెప్పారు. కాలుష్యం వాతావరణంగా తయారవుతుందని గ్రహించి వాడడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ సుమన్ రావు, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ్మా, సంస్థ నిర్వాహకులు మహేష్, నవీన్ , రఘు శ్రీ, స్వచ్ఛంద కార్యకర్తలు స్వరాజ్య లక్ష్మి, వినోద్ జోషి, శ్రీధర్, భాస్కర్, బొంగురాల నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి:కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి, జూలై 05 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని 5వ వార్డు వార్డు ఆరపేట గ్రామంలో పట్టణ ప్రగతి మూడో విడత కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రనవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో ప్రతి ఇంటికి పూల మొక్కలు, పండ్ల మొక్కలు, జామ, సీతాఫలం, బొప్పాయి, ఉసిరి, వివిధ రకాల మొక్కలు ఉన్నాయని,వాటిని పట్టణ ప్రజలు తీసుకుని ఇంటి ముందు పచ్చదనం పరిశుభ్రత ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నచ్చిన చెట్లు అడిగి తీసుకోవాలని ప్రతి ఒక్కరూ హరితహారం భాగస్వాములు కావాలని మున్సిపల్ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాగా నీటిని సరఫరా చేసే ట్రాన్స్ఫారం కాలిపోయినందున తక్షణమే రిపేర్ చేసి ట్రాన్స్ఫారం పెట్టి ఇబ్బందులు తొలగించాలని విద్యుత్ ఏడీ మనోహర్ కు ఫోన్ చేసి సూచించారు. పట్టణ ప్రగతి ప్రతి ఒక్క అధికారి పకడ్బందీగా మంచి ప్రణాళికతో పూర్తిచేయాలని, అదేవిధంగా ఇరువైపులా రోడ్డుకు హరితహారం కార్యక్రమం మొక్కలు నాటాలని, గృహిణులకు అవసరమున్న పూలమొక్కలు అందజేయాలని, సిసి రోడ్లు డ్రైనేజీలు సమస్యలు ఉన్న పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖరరావు, కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ లంక గంగాధర్, కో ఆప్షన్ మాధవరెడ్డి, బంగారు కాళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, మున్సిపల్ ఏఈ అరుణ్ కుమార్, వార్డు ఇన్చార్జి అక్షయ్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ నరేష్ దుస్స, ఆర్పీ లు, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఆవులను రవాణా చేయరాదు:జిల్లా ఎస్పీ ఎం నారాయణ

వికారాబాద్ జూలై 5 ప్రజా పాలన బ్యూరో : బక్రీద్ పండగ సందర్భంగా ఆవులను రవాణా చేయరాదని జిల్లా ఎస్పీ ఎం నారాయణ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ బోనాల పండుగ దృష్ట్యా ప్రజలు సూచనలు గమనించాలని పేర్కొన్నారు. పశువులను రవాణా చేయు సమయంలో పశువులకు సంబంధించిన ఫిట్ ఫర్ ట్రాన్స్పోర్ట్ పత్రాలు రవాణాకు జంతువులు అనుకూలంగా ఆధారాలను చూపాలన్నారు పశువులను తరలిస్తున్న వాహనాల యొక్క సంబంధిత పత్రాలు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు వాహనంలో ప్రతి పశువుకు పశువుకు దూరం 2 స్క్వేర్ మీటర్ల దూరం ఉండాలని వివరించారు వాహనాలలో పశువులను గుంపులుగుంపులుగా తరలించ రాదని తెలిపారు పై నియమాలు ఏవి పాటించకపోయినా సంబంధిత వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు జిల్లాలో 10 అంతర రాష్ట్ర అంతర్జిల్లా మరియు స్థానిక చెక్పస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు రు అధికారులు ఎవరు కూడా పశువులు కలిగిన వాహనాలను నిలపడం గాని జీవాలను అందులోనుంచి దించడం గాని చేయరాదని సూచించారు పశువులు ఉన్న వాహనాలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని అలా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఎవరికైనా ఇలాంటి వాహనాల పైన ఏమైనా అనుమానాలు ఉన్నట్లు అయితే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు కానీ వారి వాహనాలను ఆపరాదు అని సోషల్ మీడియాలో శాంతిభద్రతలు కలిగించే ఎటువంటి పాత ఫోటోలు వీడియోలు మెసేజ్ లు ఫార్వర్డ చేసిన షేర్ చేసిన లేక పోస్ట్ చేసిన అట్టి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు అలాగే ఇతర మత విశ్వాసాలపై వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని కోరారు రాబోయే బక్రీద్ మరియు బోనాల పండుగ లు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకొనుటకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్నిరకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు జిల్లా ప్రజలు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అటువంటి పుకార్లను నమ్మవద్దని ప్రజలు పై విషయాల పైన దృష్టి పెట్టి పోలీస్ అధికారులకు సహకరించి మన వికారాబాద్ జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మన ఊరు- మన గ్రంథాలయం ప్రారంభోత్సవం

బాలాపూర్:జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామస్థుల భాగస్వామ్యంతో గ్రామీణ గ్రంథాలయం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు మాజీ ఎంపీ జి.వివేక్. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి నాదర్గుల్ గ్రామంలో జర్నలిస్ట్ జి హనుమంతరావు ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ అనిత రెడ్డి ఆధ్వర్యంలో మన ఊరు- మన గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ తోపాటు మాజీ ఎంపీ జి. వివేక్ హాజరయ్యారు. కన్నుల పండుగగా కార్యక్రమాన్ని అఖిలపక్షనేతలు, గ్రామస్థులు పాల్గొని, ఈ సందర్భంగా మాజీ ఎంపీ జి. వివేక్ మాట్లాడుతూ.... ప్రతీ ఊర్లో ఓ గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విద్యాభివృద్ధి %ఎ%6, వెలుగు పత్రిక అధినేత, మాజీ ఎంపీ జి.వివేక్ వెంకటస్వామి పెరుగుతుందన్నారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో గ్రామీణ గ్రంథాలయం ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. విద్యార్థులు, యువతకు ఎక్కువ నాలెడ్జ్ ఇచ్చే ఈ కార్యక్రమం అద్భుతమన్నారు వివేక్. ప్రపంచంలో ఏదైనా సాధించాలంటే మూలకారణం విద్యే అన్నారు. ఈ గ్రంథాలయంలో లైబ్రరీకి తనవంతు సహయ, సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో మన ఊరు - మన గ్రంథాలయం ఏర్పాటు చేయటం గర్వించదగిన విషయమన్నారు. తాను పెద్దగా చదువుకోకపోయినా విద్యార్థుల చదువు కోసం ఖర్చుకు వెనకడుగు వేయబోనన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో కళావేదిక నిర్మాణం చేసినట్లు గుర్తుచేశారు. డోనర్స్ కు, గ్రామస్తులందరూకి కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరు- మన గ్రంథాలయానికి లింగం యాదవ్ మహా భారత పర్వం లు 18 పుస్తకాలను అందించారు. ఈ గ్రంథాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి, నేపాల్ ప్రభుత్వ సలహాదారు మాధవరావు, ఈనాడు సీనియర్ పాత్రికేయులు గడ్డం మల్లారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నాదర్ గుల్ కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గుడెపు ఇంద్రసేనా, రామోజీ అమితా శ్రీశైలం చారి, రమాదేవి శ్రీనివాస్, అనితా ప్రభాకర్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్ సహా కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సెలర్ అంకంగారి కుమార్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కోటగిరి జంగయ్య, గడ్డం కృష్ణారెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, తోట శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, పాల్వాయి లక్ష్మణ్,కందాడి శ్రీరాంరెడ్డి, పెత్తుల యాదిరెడ్డి, జెనిగె రమేశ్, మర్రి అంజిరెడ్డి, శూల ప్రభాకర్, శ్రవణ్, గుండె నాగార్జునబాబు, గడ్డం జగన్, జేడీ కుమార్, వంక ప్రభాకర్, అందెల ఐలయ్య యాదవ్, రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, మంత్రి మహేశ్ ముదిరాజ్, తోట అరవింద్ రెడ్డి, అనిల్ గౌడ్, లాలం కొండల్, దొడ్డి మల్లికార్జున్, బుర్ర దశరథ్ గౌడ్ సహా స్థానిక అఖిలపక్షం నాయకులు, గ్రంథాలయం దాతలు, స్కూల్ ప్రిన్సిపాల్స్ రాజిరెడ్డి, అశోక్ సహా సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీపీ,జడ్పిటిసి



దోమడుగు, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:దోమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రగతిలో భాగంగా ఫేస్-4 లో 7 వ విడత హరిత హారం లో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ ఆద్వర్యంలో జడ్పిటిసి కుమార్ గౌడ్,ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్,ఎంపిడిఓ చంద్రశేఖర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ దయాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి బి.ప్రవీణ్, గ్రామ ఎంపీటీసీ సభ్యులు ఉషాగోని గోవర్ధన్ గౌడ్ ,పాలకవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి,బాలకృష్ణ,గొంది మనీల రాజు,చింతల పుష్పాలత భద్రయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట లో ఫుడ్ కోర్టు ను ప్రారంభించిన మేయర్



బాలాపూర్: జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో బడంగ్ పేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ డిప్యూటి మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి తో కలసి కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఫుడ్ కోర్టును సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, జైహింద్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్



మేడిపల్లి, జూలై5 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతిలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న, మున్సిపల్ సిబ్బంది, డివిజన్ కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి చెంగిచెర్లలోని నారాయణ ఎంక్లేవ్, దుర్గా రేసిడెన్సీ,డాక్టర్స్ కాలని,ప్రశాంత్ నగర్,హరిత వనం కాలనీలలో ప్రజా సమస్యలపై విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ తెలిపారు. అనంతరం దుర్గా రేసిడెన్సీలో ఇంటింటికి 6 పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ కురుమయ్య, యూత్ టీఆర్ఎస్ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, అయ్యా కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 06, జులై 2021

# భారత్ 'ప్రాణ' స్నేహితులు

భారతదేశంలో ప్రాణవాయువు సంక్షోభం అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను మంటగల్పుతోంది. ప్రభుత్వ వైఫల్యం వల్లే కరోనా ఆసేతు హిమాచలం కరాళ నృత్యం చేస్తోందని అంతర్జాతీయ సమాజం భావిస్తోంది. ప్రపంచ అగ్రగామి ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తున్న తరుణంలో కరోనా వల్ల ఉత్పన్నమైన దయనీయ పరిస్థితులు భారత్‌కు ఇబ్బంది కల్గిస్తున్నాయి. దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న కొవిడ్ కేసులు, ఆక్సిజన్ కొరతపై అంతర్జాతీయ మీడియాలో వెలువడుతున్న వార్తలు భారత ప్రభుత్వానికి సహజంగానే అగ్రహం కల్గిస్తున్నాయి. నష్టనివారణ చర్యలకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉపక్రమించింది. విదేశీ పత్రికలలో వస్తున్న వార్తలపై భారతీయ ఎంబసీలు అప్పుడప్పుడు వివరణలు ఇస్తున్నాయి. న్యూఢిల్లీ లోని విదేశీ దౌత్యవేత్తలకు, ప్రాణవాయువు కొరతపై విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ వివరణ ఇస్తూ ప్రభుత్వాన్ని సమర్థించే ప్రయత్నం చేస్తుండగా మరో వైపు తమకు ఆక్సిజన్ సిలిండర్లు కావాలంటూ కొన్ని విదేశీ రాయబార కార్యాలయాలు స్వచ్ఛంద సేవా సంస్థలను కోరుతున్నాయి. తద్వారా భారతీయ అధికారులపై తమకు విశ్వాసం లేదని విదేశీ దౌత్యవేత్తలు పరోక్షంగా సూచిస్తున్నారు. స్వదేశీ ప్రసార మాధ్యమాలు, పత్రికలు ఆశించిన రీతిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపలేకపోయినప్పటికి అంతర్జాతీయ మీడియా మాత్రం అనేక విమర్శనాత్మక వార్తలను వెలువరించింది. విపత్కర పరిస్థితులలో విదేశాల నుంచి సహాయం స్వీకరిస్తే, దేశం స్థాయి దిగజారుతుందని భారత ప్రభుత్వం భావిస్తోంది. కనుకనే విపత్తుల వేళ విదేశీ సహాయంపై మన్మోహన్ సింగ్ హయాం నుంచి కొన్ని ఆంక్షలు అమలులో ఉన్నాయి. దీంతో గతంలో జాతీయ విపత్తు పరిస్థితుల సందర్భంగా విదేశీ ప్రభుత్వాలు సహాయమందించడానికి ముందుకు వచ్చినా భారత్ స్వీకరించలేదు. 2018లో వరదలతో అతలాకుతలమైన కేరళను ఆదుకునేందుకు గల్ఫ్ దేశాలు ముందుకు వచ్చినా కేంద్రం అడ్డుకోవడంతో పెద్ద దుమారం చెలరేగింది. అలాంటిది ఇప్పుడు ప్రాణవాయువు, దాన్ని నిల్వ చేసే ట్యాంకర్ల కోసం గల్ఫ్ దేశాల వైపు భారత్ ఆతృతగా సహాయం కోసం ఎదురు చూస్తోంది. వేల కోట్ల రూపాయల సహజవాయువు దిగుమతి విషయమై కొద్ది నెలల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ ఖతర్ రాజు శేఖ్ తమీం బిన్ హమద్‌తో మాట్లాడారు. కొన్ని రోజుల క్రితం అదే ఖతర్ రాజు మోదీకి ఫోన్ చేసి ప్రాణవాయువు గూర్చి ఆందోళన చెందవద్దని భరోసా చెప్పారు. వెన్వెంటనే సహాయంగా ప్రాణవాయువు, దాన్ని నిల్వ చేసే ట్యాంకర్లను పంపించారు. బహ్రెయిన్, కువైత్ దేశాలు కూడా భారత్‌కు భారీ పరిమాణంలో ఆమ్లజనిని పంపించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా దేశాలలోని ప్రైవేటుసంస్థల నుంచి అదానీ గ్రూప్ ఆక్సిజన్‌ను కొనుగోలు చేయగా భారతీయ నౌకదళం నౌకలు, వైమానిక దళం విమానాలు వాటిని స్వదేశానికి తరలించాయి. ఆక్సిజన్ నిండి ఉన్న ట్యాంకులను విమానాల ద్వారా తరలించడంలో సమస్యల ఉన్నందున ఖాళీ ట్యాంకులను విమానాలలో తరలించి నౌకల ద్వారా నిండిన ట్యాంకులను తరలించారు. విశాఖపట్టణం నౌకదళ స్థావరానికి చెందిన జలశ్వతో సహా మరో ఆరు యుద్ధనౌకలు ప్రస్తుతం ప్రాణవాయువు ట్యాంకర్లను రవాణా చేసే ప్రత్యేక కార్యక్రమంలో ఉన్నాయి. రక్షణ మంత్రిత్వశాఖ ఇంటా, బయటా రవాణా చూస్తుండగా, పంపిణీ, సరఫరా పని తీరును హోం మంత్రిత్వశాఖ పర్యవేక్షించడమే కాకుండా ఆక్సిజన్‌ను సరైన రీతిలో వినియోగించాలని కోరుతున్నది. అంబానీ, ఆదానీ, టాటాలు విదేశాల నుంచి ఆక్సిజన్ ట్యాంకర్లను కొనుగోలు చేశారు, కానీ వీటిలో కొన్ని సంస్థలు ఎక్కడ, ఎవరికి ప్రాణవాయువు సరఫరా చేశాయో తెలియదు. భారత్‌లో ఆక్సిజన్ కొరతను తీర్చడానికి అవసరమైన 50 వేల మెట్రిక్ టన్నుల ప్రాణవాయువును దిగుమతి చేసుకోవడానికి వివిధ దేశాలలోని భారతీయ రాయబారులు ప్రయత్నించి చాలవరకు సఫలీకృతుల య్యారు, ఆక్సిజన్ కంటే ఎక్కువగా దాన్ని ద్రవరూపంలో అధిక పరిమాణంలో నిల్వ చేసే క్రయోజన్ రకం ట్యాంకర్లను విదేశాల నుంచి కొనుగోలు చేయడానికి భారతీయ ఎంబసీలు ప్రయత్నిస్తున్నాయి.

# ప్రజాస్వామ్యంలో ఓటువిలువ తెలిసేదెన్నడు ?

"నేను నాదేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు. ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో .. అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. అలాగే "గుడ్లగూబ పగల చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని, ప్రజాస్వామ్యాన్ని చూడలేరని'' అబ్దుల్ కలాం చెప్పారు. ప్రజలచేత,ప్రజల కొరకు,ప్రజలే ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్యం అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు.ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దానను సారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగాంగాన్నే మనదేశంలో కూడా వంశానుక్రమపాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చాము. దేశ,రాష్ట్ర అభివృద్ధి అనేది..అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్నది. పాలకులు ఎన్నిక కాబడాలంటే అది ఓటరు చేతుల్లో ఉంటుంది. అంటే ఒకమంచి వ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏమిటో అవగతమవుతుంది. అలాంటి సమయంలో ఓటరు ఎంతోజాగ్రత్తగా వ్యవహరించి, మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి పూనుకోవాలి. కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు. ఓటుహక్కు అనేది మనకు భారతరాజ్యాంగం మనకిచ్చిన గొప్ప ఆయుధం. కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిఒక్కరు ఎన్నికలలో పోటీచేసే అర్హతను కలిగివుంటారు. కానీ నేడు ఎన్నో,మరెన్నో రాజకీయపార్టీలు వెలసి, ఎన్నికలలో పోటీచేసి, ఓటరుమహాశయులను వివిధ ప్రలోభాలకు గురిచేస్తూ,వారిఓట్లను కొల్లగొట్టి ప్రభుత్వ పాలననుకొనసాగిస్తుంటారు. వివిధ రాజకీయపార్టీలు తమ ప్రచారంలోభాగంగా ఒకరిపై మరొకరు విమర్శించుకుంటూ, చివాట్లు పెట్టుకుంటూ,అమలుకాని హామీలనిస్తూ,సినిమాడైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ, పేదప్రజలకు ఎన్నోవాగ్దానాలను ఇస్తున్నారు. పలుప్రాంతాలలో వివిధ రాజకీయపార్టీల పక్షాన నాయకులు పోటీలో నిలబడితే,మరెంతోమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తుంటారు. ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరుయొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈసమయంలో ఓటరు దేవుళ్ళు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే ఐదేళ్ళపాటు అభివృద్ధికి ఆమడదూరంలో ఉండకతప్పదు.


దేశంలో మేధావులు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సలహాలిస్తుంటారు. కానీ ఎలా ఎన్నుకోవాలో వివరంగా చెప్పరు. మన రాష్ట్రాభివృద్ధి పాలకులపై ఆధారపడి ఉంటుంది. కావున ప్రతిఓటరు అలోచించి నిర్ణయం తీసుకోవల్సిన ఆవశ్యకత ఉంటుంది.

ఎన్నికల సమయంలో మనం ఎలా స్పందించాలి ? ఏ ఏ విషయాలను పరిశీలించాలి ?ఎలా వ్యవరించాలి ?

వీటిపై ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగం మనకిచ్చిన వజ్రాయుధమైన ఓటుహక్కును, మనభాద్యత తెలుసుకొని అర్హులు,సమర్థులు అయినవారినే ఎన్నుకోవడం మనకర్తవ్యం. ప్రాణం పోతున్నసరే మనం చేయవలిసిన పనినిచేయకుండా మానరాదు, చేయగూడని పనిని చేయరాదు. కర్తవ్య నిర్వహణలో వెనుకంజ వేయకూడదు,మేల్కొని పరిశీలిస్తూ ఉండాలి. మన లక్ష్యం పాలనగావించేవ్యక్తి గతంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. తమ స్వార్థంకోసం, స్వతానులాభం కోసం పనిచేశాడా ? ఎన్నుకుంటే అభివృద్ధికి నోచుకుంటారా ?అనే విషయాలను పరిగణలోకి తీసుకోని ఓటుహక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ప్రజాస్వామ్యంలో నిస్వార్థంతో పనిచేసే వ్యక్తులకు చోటులేదు. అందరికి ఎన్నికలలో పోటీచేసి,నిస్వార్థ సేవను అందించాలనుకొన్న, అది అసాధ్యమని తెలుసు. ఎందుకంటే అంతాకూడా డబ్బుతో ముడిపడి ఉంటుంది. కొంతమంది మంచి వ్యక్తులు సమాజంకోసం స్వలాభాన్ని ఆశించకుండా పనిచేయడానికి పూనుకోని ఎన్నికలలో పోటీచేసిన వారిని ఎన్నుకునే పరిస్థితిలో ప్రజలులేరు. వీటన్నింటిని చూస్తుంటే రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉన్నత వర్గాలకు సంబంధించిన వ్యక్తులు తమకనుకూలంగా మార్చుకుంటున్నారనడంలో ఎలాంటి అబద్ధంలేదు. అందుకే మనం ప్రతివిషయాన్నీ పరిగణలోకి తీసుకోని సమస్యలపై పోరాటం చేసిన,మనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉన్నవ్యక్తులను ఎన్నుకోవడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాలల్లో వుండే ఓటర్లకు నిరక్షరాస్యత కారణంగా ప్రజాస్వామిక విధానంపట్ల సరైన అవగాహనలేక తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేక పోతున్నారు అంటే ఒకకారణం ఉంటుంది. కానీ ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజాస్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉంటుంది. కానీ వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా,పాలకులను ఎన్నుకోవడం దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి. రాజకీయాలన్నప్పుడు ఎత్తుకుపైఎత్తులు,గెలుపుకోసం ఎన్నో సమీకరణాలను అనుసరించడం షరామామూలే. కానీ ప్రస్తుతంఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రతివిషయాన్ని పరిశీలిస్తూ, విశ్లేషించేజ్ఞానం ఉన్నప్పుడు, ఓటింగులో పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరం.

రాష్ట్రంలోవున్నా మేధావివర్గం,వివిధ దినపత్రికల ద్వారానన్నా,న్యూస్ ఛానల్స్ ద్వారానన్నా,సామాజిక మాధ్య మాల ద్వారానన్నా విశ్లేషణతో కూడిన నిర్ణయాన్ని తెలియజేస్తే అది ఓటింగ్ శాతంపెరిగి,రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది.

ఓటింగ్ శాతం పెరగడానికి ఎన్నికలకమిషన్ సిబ్బంది ప్రత్యేక కార్యచరణ ఏర్పాటుచేసి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి పలు మార్గదర్శకాలను సూచిస్తూ ఓటర్లను చైతన్య పరచవలసిన బాధ్యత ఎంతైనా ఉంటుంది. కానీ ప్రస్తుత ఎన్నికల కమిషన్ తీరు చూస్తుంటే కేవలం ఓటింగ్ ను నిర్వహించడమే తమ బాధ్యతగా వ్యవహారిస్తున్నారన్నట్లుగా అనిపిస్తుంది. ఇంకా ఓటర్ల జాబితాలో చనిపోయినోళ్ళ పేర్లు ఉండి,బ్రతికున్న వారిపేర్లు లేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనం అని చెప్పకతప్పదు. ముందే ఓటింగ్ శాతం తగ్గుతుంటే, ఓటేయడానికి పోలింగ్ బూత్ కు వచ్చిన వ్యక్తిపేరు జాబితాలో లేదని వెనక్కిపంపడం దేనికి నిదర్శనం? ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పుడు అతని దగ్గరున్న ఆధారాలతో వెంటనే ఓటుహక్కును కల్పించలేరా ? స్వాతంత్రానికి ముందు ఆంగ్లేయుల పాలనలో భారతీయులందరికీ ఓటుహక్కును కల్పించాలని పోరాడిన మహానుభావులు ఎందరో ఉన్నారు. ఎందుకంటే ఓటుహక్కు ద్వారా సమర్థపాలకుడిని ఎన్నుకోవడానికి ఆస్కారం ఉంటుందని,స్వాతంత్ర్యనంతరం రాజ్యాంగపరంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు వస్తుంది. దానిని ఎందుకు ఉపయోగించుకోలేక పోతున్నారు? అనే విషయాన్ని మేధావులచే పరిశోధనగావించి,విశ్లేషించి దానికిగల కారణాలను తెలుసుకొని,వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషించి, ప్రణాళికాయుతంగా పరిష్కరిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు ఎన్నికల కమిషన్ పై ఎంతైనా ఉన్నది. ఈవిషయంలో చదువుకున్న ప్రతిపౌరుడు సహకరించవలసిన అవసరం ఉన్నది. అలాగే ప్రపంచంలోని పలుదేశాలలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి



వారు తీసుకుంటున్న నిర్ణయాలను ఇక్కడకూడా అమలుచేయడానికి పూనుకోవాలి. ప్రాంత,రాష్ట్ర, దేశాభివృద్ధి కేవలం పాలకులపైననే ఆధారపడి ఉంటుంది. పాలకులను ఎన్నుకోవడంలో చదువుకున్నవారైతే వారిగురించి పూర్తిగా తెలుసుకొని ఉత్తమమైన వ్యక్తులను ఎన్నుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కావున చదువుకున్న ప్రతి భారతీయపౌరుడు ప్రపంచంలో ఎక్కడున్నా అర్హతలను పరిశీలించి వారికి ఓటుహక్కును కల్పించి, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి, పాశ్చాత్య దేశాలలో వినియోగిస్తున్న "ఎలక్ట్రానికల్లి ట్రాన్స్ మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం" ద్వారా ఓటును వినియోగించుకునేటట్లు వెసులుబాటు కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

గ్రామీణ ప్రాంతాలలోనున్న నిరక్షరాస్యులకు ఓటుహక్కు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ,ప్రేరణ కలిగించడానికి ఎలక్షన్ కమిషన్ సైతం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి,ప్రణాళికాయుతంగా అమలువరుస్తూ, ప్రస్తుత సమాజంలో కొనసాగే ఎన్నికలవిధానంలో అనుసరించే పద్ధతులు... మద్యం ఏరులుగా పారించడం,విచ్చలవిడిగా డబ్బులు పంచటం,ఓటర్లను ఆకర్షించడానికి వివిధ ప్రలోభాలకు గురిచేయడం, హంగులు ఆర్భాటాలతో ప్రచార కార్యక్రమాలు చేపట్టడంలాంటి పద్ధతులకు స్వస్తిపలికే విధంగా కఠినచర్యలు తీసుకుంటూ, ఎన్నికలలో పోటీచేయాలంటే ధనవంతులకే సాధ్యమయ్యే విధానాన్ని రూపుమాపి, సమాజశ్రేయస్సు కాంక్షించి రాజకీయాలపై ఆసక్తికనబరిచే సాధారణవ్యక్తులు సైతం ఎన్నికలలో పాల్గొనే అవకాశాలను కల్పించే వాతావరణాన్ని ఏర్పాటుచేయాల్సిన బాధ్యతను ఎన్నికల కమిషన్ కు అప్పగించి, కార్యసాధనకు వారికో యంత్రాంగానికి కట్టుదిట్టంగా ఏర్పాటుచేసి,ప్రత్యేక అధికారాలను అప్పగించి,వారిపై ప్రభుత్వ అజమాయిషీ లేకుండా ఉండేటట్లు బాధ్యతలు కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపైన ఎంతైనా ఉన్నది. అలాంటప్పుడే ఉత్తమ పాలకులు అవతరించి,అభివృద్ధికి దోహదపడే ఆస్కారం ఉంటుంది. కావున ఆదిశగా అడుగులు వేయాల్సిన అవసరం అత్యవసరమని భావించకతప్పదు. సమాజంలోని మేధావివర్గం ఐక్యకార్యాచరణను ఏర్పాటుచేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేవిధంగా పోరాడుతూ సమసమాజ స్థాపనకు పాటుపడాలని ఆశిద్దాం.

**డా. పోలం సైదులు ముదిరాజ్,**
**డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ,**
**9441930361.**

# చేనేతలకు ఐదు లక్షల ఉచిత బీమా..

## సీఎం ప్రకటన ఆహ్వానిస్తున్నాం: మారం శ్రీనివాస్ నేత బీసీ జేఏసీ

మిర్యాలగూడ, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:రైతు భీమ మాదిరిగానే చేనేత భీమా అన్ని జిల్లాలలో వర్తించే విధంగా చేనేతలకు 5 లక్షల ఎక్స్రేషియా ఉచిత చేనేత భీమా సౌకర్యాన్ని సిరిసిల్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ప్రకటించటం స్వాగతిస్తున్నామని మారం శ్రీనివాస్ నేత ఒక ప్రకటనలో తెలియజేశారు, చేనేత కుటుంబాలు ఒక బీమా పథకం తో టే సరిపోదని దరిదాపు నాలుగు వందల చేనేత కార్మికులు ఆత్మహత్యలు వివిధ కారణాలతో చనిపోవడం జరిగినది వారికి వెంటనే ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు రైతు బంధు ఏ విధంగా అయితే ఇస్తున్నారు చేనేత అన్నలకు కూడా ఆరు నెలలకు ఒకసారి 10000 వేల రూపాయల చొప్పున చేనేత కుటుంబాలకు ప్రకటించాలి మరియు ప్రతి చేనేత కుటుంబానికి వడ్డీలేని పది లక్షల రుణాలు ఇచ్చినట్లయితే ఆ నిరుపేద చేనేత కుటుంబాలను కెసిఆర్ గారు ఆదుకున్న వారవుతారని కోరారు, అర్హత కలిగిన చేనేత కార్మికులకు జియో టాగ్ విధానం లేనందున చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే పథకాలు వర్తించే పరిస్థితిలో లేనందున వారి పరిస్థితి దారుణంగా ఉన్నదని తెలియజేశారు జియో ట్యాగ్ రాష్ట్రం మొత్తంలో జియో టాగ్ మరియు చేనేత నేస్తున్న నేతన్నలకు సహకార సంఘాలలో సభ్యత్వం కూడా ఇచ్చి పని కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ కేటీఆర్ గారి మరియు అన్ని జిల్లాలలో హ్యాండ్ లుమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎడి గారిని కోరుతున్నాం, వస్త్ర నిల్వలు ఉండటం వలన ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసే విధానం ప్రకటించాలి, అర్హులైన చేనేతకు చేయూత పథకం లో చేర్చాలని కోరుచున్నాము నూలు సబ్సిడీ పథకం లో మార్పులు చేసి అవకతవకలు లేకుండా 40 శాతం ప్రతి చేనేత కుటుంబానికి అందించాలని కోరుతూ, చేనేత పథకాలు వయసుతో నిమిత్తం లేకుండా అందించాలని, గడువు ముగిసిన సహ కార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని సహ కార వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూనుకోవాలని ప్రభుత్వం చేనేత అన్నలకు తోడ్పాటుగా ఉండాలని చేనేత లకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వం



అవసరమైతే క్యాబినెట్ సమావేశం నిర్వహించి చేనేత కు సంబంధించినవి అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు వీటన్నిటికీ వెంటనే జీవోలు విడుదల చేస్తూ బడ్జెట్ కూడా ప్రకటించాలని చేనేత పక్షాన కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం స్వచ్ఛత అధ్యక్షులు ఎర్ర మాధ రాములు గారు స్టీరింగ్ కమిటీ చంద్రమౌళి గారు, దుర్గయ్య గారు, నామిని సోమయ్య, మసనమ్ వెంకట్రావు, పాండు, చంద్రమౌళి గారు, డాక్టర్ అంజయ్య గారు, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య గారు, కోడి జనార్ధన్, చిలుకూరి బాలకృష్ణ, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, రాపోల్ పరమేష్, చిలుకూరి రమాదేవి పాల్గొన్నారు,

### దోమలో గల్లి గల్లి లో పారిశుధ్య పనులు వేగవంతం:సర్పంచ్ రాజి రెడ్డి



పరిగి 5 జులై ప్రజాపాలనప్రతినిధి: గ్రామపంచాయతీ లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పల్లె ప్రగతి కార్యక్రమం లో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బాస్పల్లి నుంచి దోమ వెళ్లే రోడ్లకిరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి డోజర్ తో క్లీన్ చేయించి మండల కాంప్లెక్స్ కు ఇరు వైపులా శుభ్రం చెయంచి పాఠశాల ముందు సైతం క్లీన్ చేయించినట్లు సర్పంచ్ రాజిరెడ్డి పత్రికా ప్రకటన లో తెలిపారు. గవిని కాలువ మట్టి తీత పనులు దగ్గర పడ్డాయాని పాత ఇళ్ల కూల్చివేత పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చ%శీ%ద్రశేఖర్ ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్ లు పాల్గొన్నారు.

### వావిలాల గ్రామాన్ని సందర్శించిన డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు



జిన్నారం, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలంలో వావిలాల గ్రామంలో నాలుగో విడత పల్లె ప్రగతిలో భాగంగా పల్లె ప్రకృతి వనం నర్సరీలను సందర్శించిన డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, స్థానిక సర్పంచ్ సుశాంతి, స్థానిక ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీడీఓ సుమతి, తో కలిసి మొక్కలు నాటారు. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జిన్నారం మండలం లో వావిలాల గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుంది అందుకు చాలా సంతోషంగా ఉందని గ్రామాన్ని సందర్శించడానికి వచ్చినప్పుడల్లా గ్రామంలో మార్పులు అభివృద్ధి కనబడడం అభినందించాల్సిన విషయం అని అయన తెలిపారు. నాలుగో విడత పల్లె ప్రగతి భాగంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాలని,వావిలాల గ్రామంలో రహదారులు వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సర్పంచ్ సుశాంతికీ ఆయన సూచించారు. అనంతరం ఎంపీపీ స్థానిక సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు కు పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం ఎంపీవో రాజ్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ ఉప సర్పంచ్ నవనీత్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్, పద్మవతి, రజిత తదితరులు పాల్గొన్నారు

### మండలంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్



జన్నారం , జూలై 5 , ప్రజా పాలన ప్రతినిధి :జన్నారం మండలంలో కలెక్టర్ భారతి హెూళీ కేరి సోమవారం ఆకస్మిక పర్యటన చేశారు . ఈ పర్యటన లో భాగంగా జన్నారం , వెంకటాపూర్ గ్రామాలలో నిర్మిస్తున్న స్మశాన వాటికల పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి , ఈనెల పది లోపు స్మశాన వాటిక ల నిర్మాణ పనులను పూర్తిచేయాలని కోరారు. లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పొన్కల్ గ్రామపంచాయతీ దుకాణాల ముందు చెత్తను చూసి పలువురు దుకాణ యజమానులకు ఫైన్ విధించారు, అలాగే గ్రామాన్ని రెండు రోజుల్లో పూర్తిగా శుభ్రంగా తయారుచేయాలని సర్పంచ్ కార్యదర్శికి ఆదేశించారు

# మమదాన్ పల్లి అభివృద్ధే లక్ష్యం

### సర్పంచ్ ఎన్కెపల్లి పద్మమ్మ శ్రీనివాస్ ముదిరాజ్

వికారాబాద్ జూలై 05 ప్రజాపాలన బ్యూరో : గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని సర్పంచ్ ఎన్కెపల్లి పద్మమ్మ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో పురోగతి సాధించే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. సోమవారం నవాబ్ పేట్ మండల పరిధిలోని మమదాన్ పల్లి గ్రామంలో కార్యదర్శి పాండురంగం, కారోబార్ సుభాన్, ఆశావర్కర్ లక్ష్మి, అంగన్ వాడి టీచర్ విజయలక్ష్మి లతో కలిసి ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జామ, ఉసిరి, తులసి, చింత, నిమ్మ, దానిమ్మ మొక్కలను ఇంటికి 6 చొప్పున పంపిణీ చేశామని వివరించారు. 4వ విడత పల్లె ప్రగతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్య నిర్దేశం చేసిన పనులను పూర్తి చేయుటకు కృషి చేస్తున్నామని వివరించారు. పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చి దిద్దుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నామని తెలిపారు. ఇంటింటికి గ్రామ కర్మచారులు తిరుగుతూ తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను తెలుసుకుంటున్నారు. సర్పంచ్ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నానని వివరించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే నా దృష్టికి తేవాలని కోరారు.

### బోడుప్పల్లో స్టార్ ఫిట్నెస్ యూనిసెక్స్ సెలూన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జులై5 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ ప్రధాన రహదారిలో ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఆకృతి అపార్ట్మెంట్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ ఫిట్నెస్ స్టూడియో మరియు స్టార్ యూనిసెక్స్ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ టీఆర్ఎస్ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి ఫిట్నెస్ స్టూడియోలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీవిద్య,సుమన్ నాయక్, టీఆర్ఎస్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి ,దర్గా దయాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బచ్చ రాజు ,శ్రీధర్, నాగిరెడ్డి, ఎస్. ఎఫ్. ఎస్. నిర్వాహకులు మహమ్మద్ జావిద్ వారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమస్యలను పరిష్కరిస్తాం



పరిగి 5 జూలై ప్రజా పాలన ప్రతినిధి: వైయస్ షర్మిల ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో (వైఎస్సార్ టిపి) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కోళ్ల యాదయ్య, ఇంటింటికి తిరిగే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పుడుర్ మండల పరిధిలోని రాకంచర్ల తీర్మాలపూర్ గ్రామల లో గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఇందిరా జలప్రభా పథకం క్రింద 22 బోర్లు మోటార్లు వచ్చాయి అని దీనిపై ఆధారపడి 70 కుటుంబాలు జీవిస్తున్నాయి అని అన్నారు. అంతేకాకుండా ఒకే సారి రుణ మాపి అయ్యింది అని గ్రామంలో వైస్సార్ ఇచ్చిన ఇండ్లు ఉన్నాయి మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వంలో ఏమి ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగమన్నా కేసీఆర్ ఇంట్లో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి అని పేర్కొన్నారు .నిరుద్యోగులు మాత్రం అలాగే ఉండీ పోయారని తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం ఇచ్చిందేమి లేదు అని రైతులు ఆవేదన వక్తం చేశారు .మళ్ళీ రాజన్న రాజ్యం రావాలని షర్మిళ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మనకు మంచి రోజులు వచ్చే రోజులు...దగ్గరలో ఉన్నాయని షర్మిలమ్మ మనకు అండగా ఉంటుందని, నిరుద్యోగులక మహిళలకు రైతులకు మనోదర్యాన్ని కల్పిస్తూ గ్రామాలలో పర్యటించడం జరిగింది ......: ఈ కార్యక్రమంలో జిల్లా అడాక్ కమిటీ మెంబర్ నరేందర్ పరిగి మండల అధ్యక్షులు జాకబ్.పుడూర్ మండలాధ్యక్షులు యాదగిరి నరేందర్ బాలరెడ్డి శప్పి ఉస్మాన్ రాములు మహేష్ రామయ్య నగేష్ రాంచెంద్రయ్య మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ అభివద్ధే ప్రధాన లక్ష్యం

#### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ జూలై 05 ప్రజాపాలన బ్యూరో : వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. సోమవారం పట్టణ ప్రగతిలో భాగంగా 5వ రోజు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో జరుగుతున్న పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ మాట్లాడుతూ..15, 16, 25 వార్డులలో జరుగుతున్న పనులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మరో రెండు నూతన ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రాజ్యలక్ష్మి తదితర నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతోటే హరితహారం సాధ్యం



బాలాపూర్, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ ప్రగతి, స్వేచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా పచ్చని వనం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23 వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమంలో భాగంగా రోమా ఎంక్లేవ్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ విచ్చేసి స్థానిక కార్పొరేటర్ రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించాలని, కార్పొరేషన్ ను స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా పచ్చని వనం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరు మొక్కలు నాటి రక్షించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం తోటే హరితహారం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ అశోక్ రెడ్డి, ఏఈ బిక్క నాయక్, శానిటేషన్ సిబ్బంది, నగర దీపికలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి ప్రతి ఇంటికి ఆరు మొక్కలు నాటాలి:జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్



పాలేరు జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా:- నేలకొండపల్లి పంచాయతీల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ . వీ . కర్ణన్ అధికారులకు సూచించారు. మండలంలోని ఆచార్లగూడెం లో పల్లె ప్రగతి పనులను సోమవారం పరిశీలించారు. పలువురు ఇండ్ల ను సందర్శించారు. ఇంకుడు గుంతలు తీసుకున్నారా...మొక్కలు నాటారా..... అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా ఆరు మొక్కలు నాటాలని సూచించారు. హరితహారం కార్యక్రమం ఒక సామాజిక బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. ఆచార్లగూడెం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను సర్పంచ్ రేగూరి శ్రావణ్ కుమార్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిష్కరించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రియాకం, తహశీల్దార్ తాళ్లూరి సుమ, ఎంపీడీఓ యం. చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి నెల్లూరి వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ విరూపాక్షి, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణీయుల పిల్లలకు కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కె బసవయ్య



కొత్తగూడెం,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:సింగరేణి కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేసి వివిధ రకాల అనారోగ్యాలతో మెడికల్ ఇన్ వ్యాలిడెషన్ అయినా. లేదా సర్వీస్ లో ఉండి చనిపోయిన సింగరేణియలు పిల్లలకు చేపట్టే కారుణ్య నియామకాల లో భాగంగా .వి .విక్రమ్ మరియు ఎం .యుగంధర్ లకు జి .యం .పర్సనల్ వెల్ఫేర్ అండ్ సి .ఎస్. ఆర్. కే .బసవయ్య సోమవారం హెడ్ ఆఫీసులోని తమ చాంబర్లో లో కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలో అంకితభావంతో పని చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో థాన్ పాల్ శ్రీనివాస్ డి జి ఎం పర్సనల్ .%ంతీ. జూశీ%లు సునీల్ కుమార్ .గట్టు స్వామి .కె .వర ప్రసాద్ .పి ఏ .ఎండి అజీజ్ సీనియర్ అసిస్టెంట్. మరియు సాయి స్వప్నల్ జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

### పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి5 జూలై ప్రజా పాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో మూడో విడత పట్టణ ప్రగతి– హరితహారం లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మూడవ వార్డు ల పార్క్ ను ఏడవ వార్డు 8వ వార్డు పట్టణ ప్రగతి పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ చైర్ పర్సన్ ప్రసన్న లక్ష్మి కమిషనర్ అరుణ్ కుమార్ తెరాస సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి కౌన్సిలర్స్ వెంకటేష్ ,రవికుమార్ ,కిరణ్ కుమార్ గొల్ల రాములమ్మ నాయకులు మల్లేష్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దళితులపై వివక్ష:నీలం వెంకట స్వామి

ఆలేరు జులై 5 ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల చాలా వివక్ష చూపుతోందన్నారు కాంగ్రెస్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి. ఈ సంధర్భంగా ఆయన పత్రిక ప్రకటన కూడ విడుదల చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణలోని సబ్బండ వర్గం సకులజనుల సమ్మె జేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రములో ప్రభుత్వానికి దళితుల పట్ల వివక్ష ఉందన్నారు. అత్యధిక జనాభా కలిగిన ఎస్సీలకు ప్రాముఖ్యత కల్పించకపోవడం నోచనీయమన్నారు. వారి అభివృద్ధికి ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించ లేక పోయిందన్నారు. అంతే కాకుండా ఖాళీగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించ లేక పోయిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న నిధులను అర్హులందరికి సకాలంలో అందించలేదన్నారు. ఇది చాలదన్నట్లు టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత సాధికారిక పథకంతో నియోజకవర్గాలను వెలగ బెడతామంటున్నారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజక వర్గంలో ఉన్న వందమంది దళితులకు 10 లక్షల రూపాయలు ఇస్తామని ఊదర కొడుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు ప్రభుత్వానికి దళితులు గుర్తుకు రావడం శోచనీయమన్నారు. గత ఎన్నికల ముందు దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామనే హామీని మరిచిపోయిన సంగతి గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా దళితులకు ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్న సంగతి మరిచిపోయారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నియోజక వర్గంలో ఉన్న దళితులు అందరికీ 10 లక్షల రూపాయలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తన మంత్రి వర్గంలో దళితులకు సరియైన స్థానం కల్పించక పోవడం బాధాకరం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నుంచి దళితులకు తమ మంత్రి వర్గంలో తగిన స్థానం కల్పించిన సంగతి గుర్తు చేశారు. ప్రస్తుత ఉన్న ప్రభుత్వంలో ఎంత మంది దళిత మంత్రులు ఉన్నారో? అందరు అలోచించాలన్నారు. దీన్నిబట్టి ప్రభుత్వానికి దళితులపై ఎంత వివక్ష ఉందో అర్థం అవుతుదంటు పత్రికా ప్రకటన ద్వారా ఆవేధన వ్యక్తం చేసిన కాంగ్రెస్ యస్.సి.సెల్., రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకట స్వామి.



## రహదారులపై కె.జి. వీల్స్ వాహనాలు నడుపరాదు:జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూలై 5, ప్రజాపాలన :జిల్లాలోని రహదారులు, అంతర్గత రోడ్లపై ఎక్కడా కూడా కె.జి. వీల్స్ వాహనాలు నడుపరాదని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలాలలో ఉపయోగించే కె.జి. వీల్స్ వాహనాలు రహదారులపై నడపడం వల్ల రోడ్లు చెడిపోతున్నాయని, వీటిని పొలాలలో మాత్రమే ఉపయోగించాలని, రోడ్లపై నడపరాదని తెలిపారు. ఒకవేళ ఈ చక్రాలతో రహదారులపైకి వచ్చినట్లతే వాహన యజమానులపై కేసు నమోదు చేయడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు., ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీ రాజ రాజ నరేంద్ర స్వామి వారి ఆలయం నందు రేకుల షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



మధిర జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం మడుపల్లి గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ రాజ రాజ నరేంద్ర స్వామి వారి ఆలయం నందున శివాలయంఆలయం చుట్టూ రేకుల షెడ్డు నిర్మాణం లో భాగంగా ఈరోజు భూమిపూజ నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా మధిర భరత్ విద్యా సంస్థల అధినేత శ్రీ వెంకట్ రెడ్డి ఐదో వార్డు మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత శీలం వీర వెంకట రెడ్డి గారు ఏడో వార్డ్ కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి %ఎశీబ% అదేవిధంగా డాక్టర్ వీర బ్రహ్మ చారి దంపతులు ఎదురు గోపి రెడ్డి ఎదురు రామ కోటారెడ్డి నారాయణ శీలం లింగారెడ్డి చింతల నాగరాజు పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఆలయ అర్చకులు దాములూరు సతీష్ శర్మ గారి చే ఈ రోజున నూతన రేకుల షెడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది.

# పల్లెప్రగతి కార్యక్రమం



మధిర, జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం మధిర పంచాయతీ పరిధిలో గల మాటూరు గ్రామం నందు నాలుగో విడత పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్పెషల్ ఆఫీసర్ గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో లో పల్లె ప్రగతికార్యక్రమాన్నినిర్వహించినారు ఈకార్యక్రమంలో భాగంగా సైడు కాలువలో పూడిక తీయడం మరియు ఖాళీ ప్రదేశాల్లో ఉన్నటువంటి ముళ్ళ కంపలు తొలగించుట రోడ్లు శుభ్రత కార్యక్రమం అనంతరం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రవేశపెట్టిన హరితహారం లో భాగంగా సోమవారం గ్రామంలో 100 మొక్కలను నాటడం జరిగింద మరియు ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ వారు కూడా పాల్గొని కరోనాపరీక్షలునిర్వహించడం జరిగింది అనంతరం ఎవరికీ కరోనా పాజిటివ్ రాలేదని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ కాశి కోటేశ్వరరావు గ్రామ సెక్రెటరీ చిట్టెమ్మ %ూచీవీ% పి. సత్యవాణి శోభారాణి అంగన్వాడీ టీచర్స్ నాగమణి సునీత అంజలి ఆశా వర్కర్స్ సృజన వెంకట్ లక్ష్మి గ్రామ దీపికలు ఓగిరాల జయశ్రీ వెంకయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జోరుగా పల్లె ప్రగతి పనులు



పరిగి జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:పల్లె ప్రగతి పనులు జోరుగా సాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దిర్స%శీ%పల్లి గ్రామంలో జులై ఒకటి నుండి నేటివరకు పల్లె ప్రగతి కార్యక్రమం కొనసాగుతుంది.మొదటి రోజు గ్రామసభ పెట్టి ఆ సభలో ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి ప్రజల సమక్షంలో తీర్మానం చేసుకున్నారు.అదేవిధంగా గ్రామంలో అన్ని వార్డులలో తిరుగుతూ ప్రజల సమస్యలను నోట్ చేసుకుంటూ వాటి పరిష్కారానికి పనులు చేస్తున్నారు, డ్యామేజ్ అయిన స్తంభాల మార్పు, మురికి కాలువల శుభ్రం, శ్రమదానం శిథిలావస్థకు చేరిన గృహాల నమోదు ,మొదలైన అంశాలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించేలా కార్యచరణ చేపడతామని గ్రామ సర్పంచ్ శాంత కొండారెడ్డి పంచాయతీ కార్యదర్శి మొగులయ్య అన్నారు . ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దగ్గర వచ్చి వెల్లడిస్తే బాగుండు అని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి మొగులయ్యా మాట్లాడుతూ పల్లె ప్రగతి కేవలం పంచాయతీ అధికారులది కాదు ప్రజలందరిది కావున యువజన సంఘాలు ప్రజలు గ్రామాభివృద్ధి కి తోడ్పడలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి మొగులయ్య , గ్రామ సర్పంచ్ శాంత కొండారెడ్డి, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్లు,అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, పెద్దలు పల్లె ప్రగతి లో పాల్గొంటున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించి,కనీస సౌకర్యాలు కల్పించాలి



మంచిర్యాల టౌన్,జూన్05, ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ కార్యాలయ డిడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కరోనా వచ్చిన అప్పటి నుండి ఇప్పటి వరకు రాష్టంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ అన్నీ కూడా మూతబడి ఉన్నాయి.ప్రస్తుతం రాష్ట్రంలో డిగ్రీ,పీజీ, డిప్లొమా పరీక్షలు జరుగే నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యల్లో భాగంగా లోకల్ అన్ని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యాలు కల్పించాలి. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విధులు నిర్వహించెటువంటి కామాటి,కుక్,వాచ్మెన్ మరియు వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉండటంతో సంక్షేమ హాస్టల్ లో ఉండే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి జిల్లాలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించాలి. హాస్టళ్లు ప్రారంభదశలో విద్యార్థులకు ముందస్తు చర్యలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను మొదలు పెట్టే విధంగా అధికారులు,ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘం డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో లక్ష్మి మనోహర్, రాజ్ కుమార్, శశి కుమార్, అన్వేష్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర ప్రజా పాలన ప్రతినిధి ఐదో తేదీ మున్సిపాలిటీమొదటిగా మధిర పట్టణంలో వైర రోడ్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి శ్రీరస్తు హొటల్ ను ప్రారంభించినారు.అనంతరం మడుపల్లి లో 7 వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న టువంటి డ్రైనేజ్ కు శంకుస్థాపన చేశారు అనంతరం ఇటీవల మరణించినటువంటి సురవర పూజిత తిరుపతి నుంచి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం 6 వ వార్డులో ఆరో వార్డు అధ్యక్షులు పారుపల్లి వీరభద్రమ్ గారి తండ్రి గారు పారుపల్లి రామయ్య గారు ఇటీవల మరణించడంతో వారి దశదినకర్మ హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, మగధీర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్లీడర్ అప్పారావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ చావా వేణు, కౌన్సిలర్ ధీరావత్ మాధవి, వెంకట్రెడ్డి,తోగరు వరలక్ష్మి మేడికొండ కళ్యాణి,ఉమా మహేశ్వర్ రెడ్డి, ఓంకార్, కిరణ్, సర్వయ్య, నాని,రాజా,శివ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు హాజరైనారు.

## ఎనిమిదో రోజు కు చేరిన అఖిలపక్షం పార్టీ ల రిలే నిరాహారదీక్ష



మధిర జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీమధిర ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యుల పోస్టు భర్తీ చేయాలని కోరుతూ అఖిలపక్షం పార్టీ ల ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు కు చేరిన రిలే నిరాహార దీక్ష , ఈ దీక్షలో కూర్చున్న వారు కాంగ్రెస్ పార్టీ అదురీ శ్రీనివాస్ ,టీడీపి చిరపంగి ఆశీర్వాదం,పోతినేనీ వరమ్మ సీపీఐ పార్టీ %ం% కోటమ్మా,%అ% రత్తమ్మఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లిసూరంసెట్టి కిషోర్,లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,కాంగ్రెస్ పార్టీ %ంఓ% సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి బెజవాడ రవి బాబు సీపీఐ మండల కార్యవర్గపు సభ్యులు అన్నరపు సత్యనారాయణ,టీడీపీ అధికార ప్రతినిధి గడ్డం మల్లికార్జునరావు,%వీ% రతనకుమారిదీక్ష ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, ముస్లిం వెల్ఫేర్ కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ అలీ,ఆదిములం శ్రీనివాసరావు,సీపీఐ మండల సెక్రటరీ ఉట్ల కొండలరావు,చావా మురళి,మొదలగువారు పాల్గోన్నారు..

## ఇదేనా మన పట్టణ ప్రగతి సంక్షేమ కార్యక్రమం



మధిర జులై 05, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో చెత్త పెరిగిపోయిన దృశ్యం ఇది. గత వారం రోజులుగా మునిసిపాలిటీ సిబ్బంది వారి చెత్తను సేకరించే వాహనములు రాకపోవడం వలన,వార్డు లో ఉండే కొంతమంది ప్రజలు వారి యొక్క ఇంటి చెత్తను ఈ ప్రదేశంలో వేస్తున్నారు . దీని మూలాన వివిధ సీజనల్ వ్యాధులమలేరియా డెంగ్యూ టైఫాయిడ్ %వ్ఓ%వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున చెత్త వేసే వారిని కనుగొని వారికి జరిమానా విధించ వలసిందిగా కోరుతున్నాము. ఇలా మరోసారి జరగకుండా చెత్త బండ్లను ప్రతిరోజు ప్రతి వీధికి పంపవలసిందిగా ప్రజల విజ్ఞప్తి. చేశారు.

# అన్న వితరణ



మధిర జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీమధిర వాస్తవ్యులు కీర్తిశేషులు కోమటి డి రంగారావు లక్ష్మీసీతమ్మబి గార్ల మనవరాలు జగ్గయ్యపేట వాస్తవ్యులు వేగి నేటి ప్రసాద్ వాణి గార్ల కుమార్తె వేగి నేటి శిరీషసాహితీ గారి పుట్టినరోజు సందర్భంగా వారి మేనమామలు కోమటి డినరసింహారావు కోమటి డిశ్రీనివాసరావు ఈరోజు డాక్టర్ వసంతమ్మగారి సేవా సదనం మానసిక దివ్యాంగుల ప్రత్యేక వసతి గృహం నందు అన్న వితరణ చేశారు ఈ సందర్భంగా గా కోమటి డిశ్రీనివాసరావుమధిర శివాలయం మాజీ చైర్మన్మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం చాలా ఆనందం వేసింది అన్నార ఈ సందర్భంగా సేవాసదన్ డైరెక్టర్ డాక్టర్ కే శిలా రామ్ గారు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



– బి ఎస్ రాములు

సెల్: 8331966987

**సోషలిజం అంటే ఏమిటి?**

సోషలిజం అంటే సంఘవాదం, సామాజిక వాదం, సామ్యవాదం. బుద్ధుడు (క్రీ.పూ. 563–480) సంఘం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, బుద్ధం శరణం గచ్ఛామి అని ప్రవచించాడు. బాబాసాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ ప్రజాస్వామ్యానికి, సోషలిజానికి నిర్వచనంగా చెప్పే స్వేచ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వం అనే అంశాలను తాను ఫ్రెంచ్ రెవెల్యూషన్ నుంచి కాకుండా, బుద్ధుడు నుంచి స్వీకరించానని చెప్పాడు. అబ్రహాం లింకన్ ప్రజాస్వామ్యానికి ఇచ్చిన 'ప్రజలకొరకు, ప్రజలయొక్క, ప్రజలచేత' అనే నిర్వచనాన్ని విస్తరించి అందరికి అభివృద్ధి, విజ్ఞాన ఫలాలు అందించే సామాజిక న్యాయం, సామాజిక మార్పు, శాంతియుత పరివర్తన ప్రజస్వామ్య మౌలిక లక్ష్యంగా ఉండాలని చెప్పాడు. అంబేడ్కర్ ఇచ్చిన నిర్వచనం ద్వారా ప్రజాస్వామ్య లక్ష్యం సోషలిజంగా పరివర్తన చెందింది. దీన్ని బుద్దిస్టు సోషలిజంగా నిర్వచించవచ్చు.

నేటికీ బౌద్ధ సోషలిజం ఆచరణీయమైనది. ప్రాతఃస్మరణీయమైనది. శిరోధార్యమైనది. సంఘం శరణం గచ్ఛామితో ఆగిపోకుండా, బుద్ధుడు ధర్మం శరణం గచ్ఛామి అనడం ద్వారా సామాజిక న్యాయాన్ని, సాంఘిక జీవనాన్ని, దాని ప్రాధాన్యతను నొక్కి చెప్పాడు. బుద్ధం శరణం గచ్ఛామి అనడం ద్వారా జ్ఞానానికి, విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాడు. అందుకే బౌద్ధం విలసిల్లిన కాలంలో విజ్ఞాన యుగం కొనసాగుతూ వచ్చింది. నేటికీ బౌద్ధం విజ్ఞాన యుగంగానే కొనసాగు తున్నది. బౌద్ధాన్ని స్వీకరించిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ జన్మదినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించడం గమనించవచ్చు.

బౌద్ధం విద్యకు, విజ్ఞానానికి, వైద్యానికి, సామాజిక సహజీవనానికి, జీవన విలువలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చింది. వీటినుండి స్ఫూర్తి పొందినవారు బౌద్ధ విశ్వవిద్యాలయాలను, విహారాలను స్థాపించారు. వేలాదిమంది శతాబ్దాలుగా ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసించారు. ప్రసిద్ధిచెందిన విజ్ఞాన శాస్త్రవేత్తలు బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా పనిచేశారు. బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో అనేక శాఖలుండేవి. వాటిని ద్వారాలు అని పిలిచేవారు.

సుప్రసిద్ధ చరిత్రకారుడు మల్లంపల్లి సోమశేఖరశర్మ (1891–1963) లో వెలువరించిన 'ప్రాచీన భారతదేశంలో బౌద్ధ విశ్వవిద్యాలయాలు' అనే ప్రసంగ వ్యాసంలో చాలా వివరాలను పేర్కొన్నాడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (1877–1923) ఆనాటి సింధు నాగరికత తవ్వకాల్లో వెలువడక ముందు హిందూ యుగము, ముస్లిం యుగము, బ్రిటిష్ యుగము అని మూడు యుగాలుగా చరిత్రను వర్గీకరిస్తూ గ్రంథాలు రాశారు. హిందూ యుగం అని రాయడంలోనే మత దృక్పథం ఉంది. బ్రిటిష్ యుగాన్ని క్రైస్తవ యుగం అని రాయలేకపోవడం గమనించవచ్చు. హిందూ అని పదం పదవ శతాబ్దానికి ముందు చరిత్రలో గానీ, సాహిత్యంలో గానీ వాడడం సరైంది కాదు. అల్ బెరోని (11–) మొదటిసారిగా తన రచనల్లో హిందూ అనే పదాన్ని ఉపయోగించాడు. సింధు అనే పదం నుండి అరబీలో హిందూ అయింది. సప్త అనే పదం హప్త అయింది. అలా సింధు, హిందు అనే పదాలు సింధు నది, సింధు ప్రాంతానికి సంబంధించిన పదంగా ప్రారంభ మైంది. 10వ శతాబ్దం దాకా రచన సాహిత్యంలో, చరిత్రలో ఎక్కడా హిందూ అనే పదం కనపడదు. ఆధునిక భారతీయ చరిత్ర లేఖన శాస్త్రం (హిస్టోరియోగ్రఫి) క్రీ.శ. 1850–1870 కాలం నుండి రూపుదిద్దుకుంటూ వస్తున్నది. అప్పటినుండి చరిత్ర రచనలో హిందూ మత దృక్పథంతో చరిత్రను హిందూ రాజులు, ముస్లిం రాజులు, బ్రిటీష్‌వాళ్ళు అంటూ ప్రత్యేకంగా విడగొట్టి, విభేదాలు కొందరిపట్ల ప్రేమానురాగాలు, మరికొందరి పట్ల ద్వేషాలు సృష్టించే విధంగా చరిత్ర రాయబడుతున్నది. 10వ శతాబ్దానికి ముందు చరిత్రను హిందూ అని పదంతో జోడించి రాయడం హిందూ మత ప్రచారంలో భాగంగా హిందూ వర్ణ వ్యవస్థ ఆధిక్యతకు అనువుగా రాయబడే చరిత్ర అని గమనించడం అవసరం. వీలైనమేరకు 10వ శతాబ్దం కన్నా ముందు చరిత్రను హిందూ శబ్దంతో రాయబడదు. పాళి, ప్రాకృతం, బ్రహువీ, ద్రావిడ, సంస్కృత భాషలలోని వాఙ్మయం పదాల ఆధారంగా చరిత్ర రాయడంలో ఎంతో చరిత్రకు దగ్గరగా ఉంటుంది. భాషా పదాలు అంత తొందరగా పరిణామం చెందవు. కనుక భాష పరిణామం విశ్వసనీయమైనది.

చరిత్ర రచనకు సంస్కృత ఆధారాలు తీసుకునేవారు తమకు తెలియకుండానే హిందూ మత ప్రచారంలో, భావజాలంలో ఇరుక్కుపోతారు. అందులోంచి బయట పడటం అంత సులభం కాదు. అందువల్ల బ్రహువీ, పాళీ, ప్రాకృతం, ద్రవిడ భాషలు, బ్రాహ్మి, ఖరోష్ఠి, ఖ్మైర్, భర్మీస్, థాయి, సింహళ, లాటిన్ భాష లిపుల మీద, లిపి పరిణామాల మీద ఆధారపడి రాయడంలో చరిత్ర పరిణామం వాస్తవాలకు దగ్గరగా ఉంటుంది.

పాళీ భాష విషయంలో ఇంగ్లండ్‌కు చెందిన రైస్ డేవిడ్ (1843–1922) చేసిన కృషి మహోన్నతమైనది. ఆయన 1863లో శ్రీలంకలో ఉద్యోగంలో చేరాడు. అలా పాళీ భాషమీద ఆసక్తి పెరిగింది. అందులో నిపుణుడయ్యాడు. 1892–1904 వరకు ఆయన లండన్ యూనివర్శిటీలో పాళీ భాష ప్రొఫెసర్‌గా పని చేశారు. పాళీ భాష సాహిత్యాన్ని, బౌద్ధ సాహిత్యాన్ని విస్తృతంగా వెలికితీసి అనేక రచనలు చేశాడు. బహుశా యూరప్ సమాజానికి రైస్ డేవిడ్ పాళీ, బుద్ధిజం విషయంలో సూర్యోదయం వంటివాడు. 1857 భారత స్వాతంత్ర పోరాటం నుండి మొదలైన హిందూ మత దృక్పథం కాంగ్రెస్ జాతీయోధ్యమంలో విస్తరించి ఆత్మ గౌరవ ప్రకటన కోసం కె.పి. జైస్వాల్ వంటి చరిత్రకారుల చేత ప్రాచీన భారత చరిత్రను మహోజ్వల హిందూ మత చరిత్రగా రాయడం పెరిగింది. నిజానికి అవన్నీ హిందూ పదంతో సంబంధం లేని బౌద్ధ, వర్ణ, కుల, చరిత్రలకు సంబంధించినది. రైస్ డేవిడ్ దంపతులు వెలికితెచ్చిన చారిత్రక అంశాలను హిందూ వర్ణాధిక్యతావాదులు వెనక్కి నెట్టి హిందుత్వ ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చారు. బుద్ధుని తర్వాత ఎంతో కాలానికి అది ఆధునిక రూపం సంతరించుకున్న రామాయణం, మహాభారతాలను కొన్ని వేల యేళ్ళ, కొన్ని యుగాల వెనక్కి నెట్టి ప్రాచీనతను ఆపాదించడం చేస్తూ వస్తున్నారు.

విజ్ఞానం ప్రజలకు ఉపయోగపడాలి అని బౌద్ధం భావించింది. ఆచరణలో చూపించింది. అనేక దేశాల, అనేక రాజ్యాల, అనేక మతాల వారు ఈ విశ్వవిద్యాలయాల్లో స్వేచ్ఛా సమానత్వంతో, ఆత్మగౌరవంతో విద్యను అభ్యసించారు. అక్కడనుంచి విజ్ఞానం వారి ద్వారా ఆనాటి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాయి.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

### వలిగొండ మండలంలో 7గురికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం 474 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 7గురికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

### పల్లె ప్రగతిలో భాగంగా చెట్ల పంపిణీ



వలిగొండ మండల పరిధిలోని జాలుకాలువ, నెమలికాలువ,వెల్వర్తి గ్రామాలలో 4వ విడత కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామాలలో ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు నోడల్ అధికారులు పంపిణీ చేశారు.అనంతరం మొక్కలు నాటడం రోడ్లకు ఇరువైపులా చెట్లను జెసిబి సాయంతో తొలగించి,గుంతలను మట్టితో పూడ్చడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్,వంగాల బిక్షపతి గౌడ్, పసల అన్న మేరి శౌరి,ఉప సర్పంచ్ సారగండ్ల లింగస్వామి,పంచాయతీ కార్యదర్శులు జి అపర్ణ,స్వరూప,నరేందర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడ లో మెగా హరితహారం


అమీన్పూర్,జులై 05, ప్రజాపాలన ప్రతినిధి:ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తోందని శాసనమండలి ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం మెగా హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలి చైర్మన్ భూపాల్ రెడ్డి తో పాటు మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బి హెచ్ ఈ ఎల్ మెట్రో ఎంక్లేవ్ పరిధిలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పల్లెలు,పట్టణాలు పరిశుభ్రంగా చేసుకొని,అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పల్లె,పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. పల్లె,పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా ఎంతో అభివృద్ధి చేసుకోగలిగామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని ప్రశంసించారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ ఎంపీపీ దేవానంద్, జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నితీశా శ్రీకాంత్,మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్, దాయర హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,

అమీన్పూర్ మండల పరిధిలోని దాయర, ఐలాపూర్ గ్రామంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. తెలంగాణ హరితహారం గా మారాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవనంద్,జడ్పీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### మొక్కలు నాటిన జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ



బెల్లంపల్లి జూలై 5 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మండలం బూధకుర్ద్ గ్రామపంచా యతీలో పల్లె ప్రగతి లో భాగంగా సోమవారం నాడు మొక్కలు నాటిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తొంగల సత్యం నారాయణ.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మొక్కలు నాటడం కాదు ప్రతి ఒక్కరు వాటిని సమ్ రక్షించుకోవాలని అప్పుడే భావితరాలకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల కృష్ణమూర్తి, పల్లె ప్రగతి ప్రత్యేక అధికారి హరినాథ్ రెడ్డి, బెల్లంపల్లి ఎంపీడీవో రాజేందర్, ఎం పి ఓ, మరియు గ్రామ కార్యదర్శి దర్శి, వార్డు మెంబర్లు, పలువురు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి

**కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి**



మేడిపల్లి, జూలై5 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి ఒక్కరూ బాధ్యతగా మూడు మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి 5వ రోజు కార్యక్రమంలో భాగంగా డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం జెసిబితో పిచ్చి మొక్కలను తొలగిస్తూ, చెత్త చెదారం ట్రాక్టర్లతో చేరవేసే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, సతీష్ కుమార్, గంగాధర్, రమేష్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు, డివిజన్ సభ్యులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి జూలై 5 ప్రజా పాలన ప్రతినిధి:ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న హరితహారం కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సోమవారం నాడు బెల్లంపల్లి నియోజకవర్గం భీమిని మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో చేపట్టిన పల్లె ప్రగతి హరితహారం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ భావి తరాలకు ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సత్యనారాయణ, ఎంపీపీ , భీమిని మండల తెరాస పార్టీ అధ్యక్షుడు నిరంజన్ , మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, తదితర ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పల్లెల పరిశుభ్రతే ప్రథమ లక్ష్యం

**రోడ్డువైపు పిచ్చి మొక్కల తొలగింపు**

**మిషన్ భగీరథ లీకేజీల మరమ్మత్తు**

వికారాబాద్ జూలై 05 ప్రజాపాలన బ్యూరో : నాల్గవ విడత పల్లె ప్రగతిలో భాగంగా ప్రతి పల్లె సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది. పల్లె ప్రగతి కారణంగా గ్రామ ప్రజలకు చేతినిండా పని దొరకడంతో ఆర్థికాదాయం పెరిగింది. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ లో పంచాయతీ కార్యదర్శి వెంకటేశం పిచ్చి మొక్కల తొలగింపు పనులు, ఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ మల్లమ్మ భర్త హనుమంతు మిషన్ భగీరథ లీకేజీల మరమ్మత్తు పనులను చేయించారు. జామ, నిమ్మ, దానిమ్మ, తులసి, మునగ, ఉసిరి మొక్కలను ఇంటికి 6 చొప్పున పంపిణీ చేశారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు పనులు జోరందుకున్నాయి. పారిశుద్ధ్య పనులు, తడి పొడి చెత్త సేకరణ వంటి పనులు నిత్యకృత్యాలుగా మారాయి. గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అమూల్యం.

# సినిమాస్కోప్

## ప్రకాశ్ రాజ్ టీం నుంచి


## ముగ్గురు ఔట్? మొదట్లోనే షాక్?



టాలీవుడ్ లో కాక రేపటమే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారాయి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ 'మా' కార్యవర్గ ఎన్నికలు. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది మొదట్లో జరగాల్సిన ఈ ఎన్నికల్ని కరోనా కారణంగా వాయిదా వేశారు. ఈ ఎన్నికల్లో తాను అధ్యక్ష స్థానం నుంచి పోటీ చేయనున్నట్లుగా ప్రకటించి సంచలనంగా మారటమే కాదు.. వేగంగా పరిణామాలు మారేందుకు కారణమయ్యారు విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్. స్వతహాగా కన్నడిగుడైన ఆయన 'మా' లో ఎలా పోటీ చేస్తారంటూ చిత్రమైన వాదనను తీసుకొచ్చారు.లోకల్.. నాన్ లోకల్ అంటూ కొత్త మాటలు తెర మీదకు వచ్చాయి. ఓపక్క ఇలాంటి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. మరోవైపు ప్రకాశ్ రాజ్ బలం తక్కువేం కాదు సుమా అంటూ.. ఆయన తన ప్యానల్ సభ్యుల వివరాల్ని మీడియాకు విడుదల చేయటం.. ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చేయటంతో.. టాలీవుడ్ కు చెందిన పలువురు ఒక్కసారిగా అలెర్టు అయ్యారు. ఒకరు తర్వాత ఒకరు అన్నట్లుగా 'మా' ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ తెర మీదకు వచ్చారు.ఇలా ఏకంగా నలుగురు ప్రముఖులు.. తాము 'మా' అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది ఖాయమని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో ప్రకాశ్ రాజ్ తన టీంతో కలిసి ప్రెస్ మీట్ పెట్టి మరింత దూకుడు ప్రదర్శించారు. తన ప్యానల్ కు చెందిన కొందరు వేర్వేరుప్రాంతాల్లో ఉన్న నేపథ్యంలో.. వారు మీడియా మీట్ కు రాలేదని చెప్పటమే కాదు.. ఫోన్లో వీడియో ద్వారా.. వారి సందేశాన్ని చూపించారు. ఇదిలా ఉంటే.. సదరు ప్రెస్ మీట్ లో మెగా సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు కలకలాన్ని రేపాయి. కొద్దికాలంగా 'మా' మసకబారిందన్న ఆయన వ్యాఖ్యపై పలువురు ఫీల్ అయ్యారు.ఆయనకు ముందు మాట్లాడిన బండ్ల గణేశ్ ఆచితూచి మాట్లాడి.. అందరిని కలుపుకు పోయేలా మాట్లాడితే.. నాగబాబు మాత్రం కాస్తంత దూకుడును ప్రదర్శించారు. నాగబాబువ్యాఖ్యల అనంతరం చాలానే పరిణామాలు చోటు చేసుకున్నాయి. అన్నింటికి మించి.. నాగబాబు'మా' అధ్యక్షుడిగా వ్యవహరించిన సమయంలో 'మా' ఆఫీస్ కోసం సింగిల్ బెడ్రూం ఫ్లాట్ ను కొనుగోలు చేయటం.. దానికి భారీగా ఖర్చు చేసిన వైనం బయటకు వచ్చింది. ఇంతా చేస్తే.. దాన్ని ఆయన తర్వాత అధ్యక్షుడైన శివాజీరాజా కారుచౌకగా అమ్మేశారన్న ఆరోపణలతో కథనాలు వచ్చి సంచలనంగా మారాయి.అంతేకాదు.. 'మా' అసోసియేషన్ కు సంబంధించిన మరికొన్ని అంశాలు మీడియాలో వార్తలుగా వచ్చాయి. 900 మందికి పైగా సభ్యులున్న ఈ అసోసియేషన్ బైలా కేవలం మూడు పేజీలే అన్న మాటతో పాటు.. ఇందులో ఉన్న లోపాలపై కథనాలు రావటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీంతో.. ఇప్పటివరకు అధ్యక్ష స్థానం బరిలో ఉంటానని.. తాను విజయం సాధిస్తే.. 'మా' రూపురేఖలు మారుస్తానని చెప్పటమేకాదు.. తన ప్యానెల్ లో అందరూ ప్రశ్నించేవారేనని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. అలాంటి స్వంతంత్ర భావాలున్న ముగ్గురు.. తాము ప్రకాశ్ రాజ్ కు మద్దతు ఇవ్వలేమని తాజాగా తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ పరిణామం ప్రకాశ్ రాజ్ టీంలో కొత్త కలకలంగా మారిందని చెబుతున్నారు. 'మా' ఎన్నికల్లో పోటీ చేసి ఏదో మంచి చేయాలనే అనుకున్నాం కానీ.. లోతుల్లోకి వెళుతుంటే తమకు తెలియని ఎన్నో విషయాలు ఉన్నట్లుగా అర్థమవుతుందని.. అందుకే తాము మిడిల్ డ్రాప్ కావాలని డిసైడ్ అయినట్లుగా చెప్పటమే కాదు...అందుకు తగ్గ ప్రకటనలు చేస్తామని చెబుతున్నట్లు సమాచారం. అదే జరిగితే.. తమ ప్యానల్ కు తీవ్ర నష్టం వాటిల్లుతుందని.. తొందరపడొద్దని సదరు ముగ్గురిని కోరుతున్నట్లు చెబుతున్నారు. మరీ వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

## రాజమౌళి ట్వీట్ కు దిల్లీ విమానాశ్రయం ఆన్సర్

కరోనా నేపథ్యంలో దిల్లీ విమానాశ్రయంలో కనీస సౌకర్యాలు కూడా ఇవ్వకపోవడంపై





ప్రయాణీకులు అసహనానికి గురవుతున్నట్లు ప్రముఖ దర్శకుడు రాజమౌళి ట్వీట్ చేసిన సంగతి తెలిసినదే. దిల్లీ విమానాశ్రయ సిబ్బంది జక్కన్న ట్వీట్ కు రిప్లయ్ ఇచ్చింది.ప్రియమైన రాజమౌళి గారు.. సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు. విహారయాత్రకు సరైన సౌకర్యాలను అందిస్తాం.. ఆర్టీపీసీఆర్ వివరాల కోసం డెస్క్ లు ఉన్నాయి. మేము అదనపు డెస్కుల్ని ఏర్పాటు చేస్తాము. ప్రయాణీకులకు కనిపించే విధంగా బోర్డులను అమర్చుతున్నాం అని సిబ్బంది నుంచి సమాధానం ఇచ్చింది.రాజమౌళి శుక్రవారం ఉదయం దిల్లీ విమానాశ్రయానికి వచ్చినప్పుడు అక్కడ అసౌకర్యంపై కాస్త అసహనం కనబరిచారు. కరోనా మార్గదర్శకాల ప్రకారం ఆర్టీపీసీఆర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆర్టీపీసీఆర్ కోసం విమానాశ్రయంలో దరఖాస్తును నింపాల్సిన చోట సరైన సౌకర్యాలు లేవని జక్కన్న ట్వీట్ చేశారు. అలాగే విమానాశ్రయం నుంచి బయటకు వచ్చే చోట వీధి కుక్కల సమూహంతో ఇబ్బంది ఉందని కూడా రాజమౌళి తన ట్వీట్ లో తెలియజేశారు. విదేశీయుల్లో ఇలాంటివి అగౌరవం పెంచుతాయని అభిప్రాయపడ్డారు. అయితే ఈ సూచనకు విమానాశ్రయ సిబ్బంధి నుంచి ఆన్సర్ లేదు.ప్రస్తుతం రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ లాంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో బిజీగా ఉన్నారు. రామ్ చరణ్ – ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం పెండింగ్ చిత్రీకరణను పూర్తి చేస్తున్నారు. అక్టోబర్ లో ఈ మూవీ ప్రకటించిన తేదీకే రిలీజ్ కానుంది. అక్టోబర్ 13 రిలీజ్ తేదీని మరోసారి చిత్రబృందం కన్ఫామ్ చేసింది. సెకండ్ వేవ్ ప్రభావం ప్రస్తుతం క్షీణిస్తున్న నేపథ్యంలో జక్కన్న టీమ్ కాన్ఫిడెంట్ గా ఉందని అర్థమవుతోంది.

## మెగా మేనల్లుడికి నాగ్ అన్ని కోట్లు ఇస్తున్నాడా..?



మెగా మేనల్లుడు సాయి తేజ్ సోదరుడు పంజా వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' సినిమాలతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. డెబ్యూ హీరోగా ఎన్నో సరికొత్త రికార్డులు నమోదు చేశాడు. దాదాపు రూ.35 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల వరకు గ్రాస్ రాబట్టింది. ఫస్ట్ సినిమాతోనే క్రేజీ హీరోగా మారిపోయిన వైష్ణవ్ తో సినిమాలు చేయడానికి పెద్ద నిర్మాణ సంస్థలు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్స్ కు సైన్ చేసిన వైష్ణవ్.. 'కింగ్' అక్కినేని నాగార్జున నిర్మాణంలో ఓ మూవీ చేయనున్నాడు.న్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో వైష్ణవ్ తేజ్ హీరోగా ఓ సినిమా నిర్మించనున్నట్లు నాగార్జున ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అయితే దీని కోసం మెగా మేనల్లుడికి మంచి రెమ్యూనరేషన్ ఇస్తున్నారని.. అది రూ.4 – రూ.4.5 కోట్ల మధ్య ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఇతర హీరోలతో చిన్న మీడియం బడ్జెట్ సినిమాలు చేసే నాగ్.. అంత పారితోషికం ఇస్తున్నారనే దాంట్లో నిజమెంతో చూడాలి. ఇకపోతే డెబ్యూ డైరెక్టర్ పృథ్వీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని సమాచారం. ఇదొక హాకీ బ్యాక్ డ్రాప్ లో రూపొందే స్పోర్ట్స్ డ్రామా అని.. వైష్ణవ్ హాకీ ప్లేయర్ గా కనిపిస్తారని టాక్. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా వైష్ణవ్ తేజ్ రెండో చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో పూర్తి చేశాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇంకా టైటిల్ ప్రకటించని ఈ చిత్రాన్ని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. అలానే గిరీశయ్య దర్శకత్వంలో మెగా హీరో ఓ చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కేతిక శర్మ ఇందులో వైష్ణవ్ కి జోడీగా నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## అల అమెరికాపురములో.. థమన్ వ్వాటే ప్లాన్?

విదేశాల్లో సంగీత కచేరీలకు ఎలాంటి గిరాకీ ఉంటుందో తెలిసిందే. అమెరికా లాంటి చోట్ల మన సంగీతదర్శకులు సీనియర్ గాయకులు ఇప్పటికే ఎన్నో కచేరీలు (లైవ్ కాన్సెర్టులు) నిర్వహించి గొప్ప ఆర్జకులుగా ఉన్నారు. ఈ కచేరీలతో సంగీత దర్శకుడు.. గాయనీగాయకుల ఆదాయం చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటుంది. హై





విదేశీ విహారాలు సహా ఎన్నారైల్లో గొప్ప పేరు గుర్తింపు దక్కుతుంది.అయితే కరోనా వల్ల ఇలాంటి పర్యటనలకు పెద్ద పంచ్ పడిపోయింది. ఆదాయం కూడా జీరో అయిపోయింది. అమెరికా లాంటి చోట్ల కరోనా విలయ తాండవం ఆడడంతో అన్ని కచేరీలకు బ్రేక్ పడిపోయింది. కానీ ఆరంభం మహమ్మారీ విషయంలో తడబడిన అమెరికా తమ దేశంలో ఉన్న 20కోట్ల మందికి శరవేగంగా వ్యాక్సినేషన్ చేయించి ఇప్పుడు ధీమాగా ఉంది. అందుకే భారతదేశంలో లేని అవకాశం అమెరికాలో కలుగుతోంది.సరిగ్గా ఇలాంటి సమయంలో సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ తో కలిసి హంసిని ఎంటర్ టైన్ మెంట్స్– ఆహా–వీడియో బృందాలు సరైన ప్లాన్ తో ముందుకొచ్చాయి. అల మ్యూజిక్ ఆల్బమ్ ని చార్ట్ బస్టర్ గా నిలిపిన థమన్ నేతృత్వంలో అమెరికాలో భారీ లైవ్ కాన్సెర్ట్ కి ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. కరోనా విలయం తర్వాత అమెరికాలోని భారతీయ ఎన్నారైలకు ఇది అతి పెద్ద వినోద కార్యక్రమం కానుంది.దీనికి స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రచారకర్తగా ఉన్నారు. తాజాగా తన అలా వైకుంఠపురములో స్వరకర్త తమన్ తదుపరి సంగీత కచేరీ ల అమెరికాపురములో%--% ప్రత్యేక వీడియో ప్రోమోను ఆయన ఆవిష్కరించారు. ఎస్.ఎస్. థమన్ షోమ్యాన్ లా ఈ వీడియోలో ఎంట్రీ ఇవ్వగా.. లెజండరీ డ్రమ్మర్ శివమణి ప్రశంసలు పొందిన ఫ్లూటిస్ట్ నవీన్ తో పాటు వీడియోలో తమ ప్రదర్శనతో కనిపించారు. తమన్ ఎంతో స్టైలిష్ గా కనిపిస్తూ వీడియోలో ఆశ్చర్యపరిచారు.ప్రజలు తమన్ మాయాజాలం విన్నారు..%వావ్వా% సంగీతం రూపంలో.. చఅల అమెరికాపురములో ప్రత్యక్షంగా మ్యాజిక్ ఎక్స్ పీరియెన్స్ చేయడానికి సిద్ధంగా ఉండండి. నేను అతని సంగీతాన్ని ఆస్వాధించినట్టే.. అమెరికాలోని ప్రజలు దీన్ని ఇష్టపడతారని నేను అనుకుంటున్నాను. నా సోదరుడికి శుభాకాంక్షలు అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. అల అమెరికాపురములో టూర్ అమెరికాలోని పలు నగరాల్లో జరుగుతుంది. హంసిని ఎంటర్ టైన్ మెంట్స్ సంగీత ప్రదర్శనను నిర్వహిస్తోంది. కచేరీ గురించి మరిన్ని వివరాలు వీడియోలో అందుబాటులో ఉన్నాయి.

## శంకర్ తో సినిమా పై చరణ్ ట్వీట్ !

మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' హీరోగా నేషనల్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా సినిమా రాబోతుందనే వార్త నేటితో అధికారిక వార్తగా మారింది. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమా గురించి ట్వీట్ చేస్తూ.. చెన్నైలో నిన్న అద్భుతమైన రోజుగా గడిచింది. ఇంత గొప్ప ఆతిథ్యమిచ్చినందుకు మీకు మీ కుటుంబం ధన్యవాదాలు శంకర్ సర్. మన సినిమా కోసం ఎదురు చూస్తున్నాను. అతి త్వరలో అన్ని వివరాలు తెలుస్తాయి' అంటూ చరణ్ ట్వీట్ చేశాడు.ఇక ఈ భారీ పాన్ ఇండియా సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ గా ద గ్రేట్ మ్యూజిక్ డైరెక్టర్ రహమాన్ మ్యూజిక్ అందించబోతున్నారు. అయితే, నేపథ్య సంగీతాన్ని మాత్రం అనిరుధ్ రవిచందర్ ఇస్తున్నాడట. ఇక చరణ్ %--% శంకర్ కాంబినేషన్ తొలిసారి కావడంతో బడ్జెట్ పై ఎలాంటి ఆంక్షలు లేకుండా సినిమాని భారీ హంగులతో తెరకెక్కించడానికి శంకర్ సన్నద్ధం అవుతున్నాడు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989